**తీరాన్ని తాకిన 'ఫెయింజల్' తుపాను..**

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెయింజల్ తుపాను తీరాన్ని తాకింది. తమిళనాడు, పుదుచ్చేరి తీరంలో కారైక్కాల్–మహాబలిపురం మధ్య ఈ తుపాను ముందు భాగం భూభాగంపైకి చేరుకుంది. ఇది పశ్చిమ నైరుతి దిశగా పయనిస్తోందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. తుపాను తీరాన్ని దాటే..

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**బంగ్లాదేశ్ రోగులకు చికిత్స చేయం**

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, దేవాలయాలపై దాడులు, భారతీయ జెండాకు అవమానం నేపథ్యంలో ఆ దేశానికి చెందిన రోగులకు చికిత్స చేసేది లేదని కోల్‌కతాలోని జేఎన్ రే ఆసుపత్రి ప్రకటించింది. బంగ్లాదేశీయులు భారతీయ జెండాను అవమానించారని, అక్కడి హిందువుల పట్ల దారుణంగా ప్రవర్తిస్తున్నందుకు గాను ఈ నిర్ణయం.

సూర్యాపేట | ఆదివారం | 1-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 297 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉండొచ్చు...

# పరిశ్రమల కోసం భూసేకరణ చేయవద్దా?

- పరిశ్రమ కోసం 1,300 ఎకరాలు సేకరించవద్దా? అని నిలదీత
- రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్న సీఎం
- బూర్గుల తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డకు సీఎంగా అవకాశం వచ్చిందన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్30,(నిజం చెపుతాం) కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్ హౌస్ ఉందని, కానీ పరిశ్రమల కోసం 1,300 ఎకరాల భూమి మాత్రం సేకరించవద్దా? అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దని పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన 'రైతు పండుగ' సభలో సీఎం ప్రసంగించారు.డెబ్బై ఏళ్ల తర్వాత వచ్చిన అవకాశాన్ని పోగొట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం తమ ప్రభుత్వం ఇప్పటి వరకు 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. నవంబర్ 29వ తేదీకి ఎంతో ప్రత్యేకత ఉందని, సరిగ్గా ఏడాది క్రితం ప్రజాప్రభుత్వం కోసం ఉత్సాహంగా ఓట్లేశారన్నారు.బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు మళ్లీ పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కానీ తమ ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చి వరి రైతులకు పండుగను తెచ్చిందన్నారు. లక్షల కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్ల కాకముందే కూలిపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి వేటినీ అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.


బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు మళ్లీ పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కానీ తమ ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చి వరి రైతులకు పండుగను తెచ్చిందన్నారు. లక్షల కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్ల కాకముందే కూలిపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి వేటినీ అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.


## రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ తత్వం

# బోధపడినట్లుగా ఉంది: హరీశ్ రావు

### కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని వర్గాలను ఏడిపించారని విమర్శ

- కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫాం హౌస్ ఉందని నిరూపించగలవా? అని నిలదీత
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా సమయం కేటాయించే దమ్ముందా? అని ప్రశ్న

హైదరాబాద్,నవంబర్30,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ తత్వం బోధపడినట్లుగా ఉందని, అందుకే మళ్లీ తనకు అవకాశం వస్తుందా? అనే ఆందోళన ఆయనలో కనిపిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అన్ని వర్గాలను ఏడిపించడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాలో బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫాం హౌస్ ఉన్నట్లు నిరూపించగలవా? అని ప్రశ్నించారు. నిరూపించలేని పక్షంలో సీఎం పదవికి రాజీనామా చేయాలని సవాల్ చేశారు. అబద్ధాలు చెబుతూ ఏడాది పాలనలో అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. ఈ అబద్ధాలతో ఇంకా ఎంతో కాలం మోసం చేయలేవన్నారు.అసెంబ్లీకి రమ్మని రేవంత్ రెడ్డి తమను తెగ పిలుస్తున్నాడని... ఆ సమయం కోసమే తాము కూడా ఎదురు చూస్తున్నామని చెప్పారు. అసెంబ్లీలో నీ ఏడాది పాలన అసలు రంగు బయట పెట్టేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా సమయం కేటాయించే దమ్ము మీకుందా? అని ప్రశ్నించారు.





# రైతులకు రూ. 2747.67

## కోట్లు విడుదల చేసిన సీఎం రేవంత్

హైదరాబాద్,నవంబర్30(నిజం చెపుతాం) మాయగాళ్ల మాటలు నమ్మి జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని పాలమూరు ప్రజలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్లో మూడు రోజులపాటు జరిగిన రైతు పండుగ ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సహచరులు, సలహాదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.దాదాపు 18 వేల కోట్ల రూపాయలతో 22 లక్షల రైతు కుటుంబాలకు ఇప్పటికే రుణమాఫీ చేయగా, తాజాగా ఈ వేదిక నుంచి మరో 3,13,897 మంది రైతు కుటుంబాలకు రుణ మాఫీ చేస్తూ అందుకు అవసరమైన 2747.67 కోట్లరూపాయలను ముఖ్యమంత్రి రేవంత్ విడుదల చేశారు.అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.తాజాగా విడుదల చేసిన నిధులతో రాష్ట్రంలో మొత్తంగా 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ జరిగింది. ఈ నిధులను విడుదల చేయడంతో పాటు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం వర్చువల్ గాప్రారంభించారు. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మహిళా సమాఖ్య కోసం 255 కోట్ల రూపాయలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వానికి ఇకనుంచి రైతులే బ్రాండ్ అంబాసిడర్లు, కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించామన్నారు.రైతే రాజు అని ప్రభుత్వం రైతన్నలకు రుణమాఫీ చేయడంతో పాటు వరి వేస్తే ఉరి వేసుకున్నట్టే అన్న పరిస్థితుల నుంచి రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాదించడమే. కాకుండా ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇచ్చిన సందర్భంలో రైతు పండుగ చేసుకుంటున్నం. గ్రీన్ చానెల్లో విధులు విడుదల చేయించి ఉమ్మడి పాలమూరు జిల్లాలో 20 లక్షల ఎకరాలకు నీళ్లు పారించే బాధ్యత తీసుకుంటామన్నారు సీఎం రేవంత్ కొడంగల్ రుణం తీర్చుకోవాలని 1300 భూ సేకరణ చేసి పరిశ్రమలు స్థాపించి 25 వేల మంది మహిళలకు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ప్రయత్నం చేస్తుంటే కొందరు అడ్డుపడుతున్నరు. అమాయకులను రెచ్చగొడుతున్నరు. భూమి అందరికీ ఆత్మగౌరవం, అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ తప్పడం లేదు. అవసరమైతే భూ సేకరణకు రెట్టింపు పరిహారం చెల్లించడమే కాకుండా నష్టపోయిన కుటుంబాల పిల్లలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం రేవంత్ వివరించారు.

# ఇలాంటి కేసులు ఎన్నో చూశాం: గౌతమ్ అదానీ

- అమెరికాలో అదానీ గ్రూప్ సంస్థలపై కేసులు నమోదు
- ఇటువంటి కేసులు ఎదుర్కోవడం కొత్త కాదన్న గౌతమ్ అదానీ
- సమస్యలు, దాడులు తమను మరింత దృఢంగా మార్చుతాయని వెల్లడి

రాజస్థాన్,నవంబర్30,(నిజం చెపుతాం) రాజస్థాన్ రాజధాని జైపూర్ లో జరిగిన జెమ్ అండ్ జ్యుయెలరీ అవార్డుల ప్రదానోత్సవంలో అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తమపై అమెరికాలో కేసులు నమోదు కావడం పట్ల ఆయన స్పందించారు. ఇలాంటి కేసులు ఎన్నో చూశామని అన్నారు. అదానీ గ్రూప్ కు ఇలాంటి కేసులను ఎదుర్కోవడం కొత్త కాదని స్పష్టం చేశారు. ఇలాంటి సమస్యలు, దాడులు తమను మరింత దృఢంగా మార్చుతాయని గౌతమ్ అదానీ పేర్కొన్నారు. మా సంస్థకు ఎదురయ్యే ప్రతి అడ్డంకి ఒక విజయసోపానంగా మారుతుంది అని వ్యాఖ్యానించారు. భారత్ లో సోలార్ ఎనర్జీ ఒప్పందాలు కుదుర్చుకునేందుకు లంచాలు ఇచ్చినట్టు అదానీ గ్రూప్ సంస్థలపై ఇటీవల ఆరోపణలు రావడం తెలిసిందే. ఈ ఆరోపణలతో అమెరికాలో కేసులు నమోదు కాగా, భారత్ లో తీవ్ర రాజకీయ దుమారం రేగింది.

## జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల

# పరిష్కారం కోసం మార్గదర్శకాలు జారీ

- కేబినెట్ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా మార్గదర్శకాలు
- మార్గదర్శకాలు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి
- ఉద్యోగులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని పేర్కొన్న ప్రభుత్వం

హైదరాబాద్,నవంబర్30,(నిజం చెపుతాం) జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు.ఈ మేరకు మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్‌లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో ఆయా స్థానాల్లో ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రభుత్వం అందులో పేర్కొంది.

## లోటస్‌పాండ్‌లో ఎకరం భూమి కబ్జాకు.....

# ప్రయత్నిస్తే అడ్డుకున్నాం

### త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతుంది: హైడ్రా కమిషనర్

### ఆక్రమణదారుల్లో పేదల కంటే ధనికులే ఎక్కువగా ఉన్నారని వెల్లడి

హైదరాబాద్,నవంబర్30(నిజం చెపుతాం) హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. లోటస్ పాండ్‌లో ఎకరం భూమి కబ్జాకు ఒకరు ప్రయత్నించారని, దానిని హైడ్రా అడ్డుకుందన్నారు. బేగంపేటలోని ఓ హెూటల్‌లో నిర్వహించిన జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్‌మెంటల్ ఇనిషియేటివ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పార్టీలకతీతంగా అన్ని పార్టీలకు చెందిన వారు కూడా ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు.త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ రాబోతుందని వెల్లడించారు. ఎక్కువగా సంపన్నులే ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. వివిధ ప్రాంతాల్లో పరిశీలించాక తెలిసిందేమంటే ఆక్రమణలకు గురైన స్థలాల్లో పేదల కంటే ధనికులే ఎక్కువగా ఉన్నారన్నారు. హైడ్రాకు వచ్చే ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వ స్థలాలను, చెరువులను ఆక్రమిస్తే ఎవరినీ వదిలేది లేదని తేల్చి చెప్పారు.



## వ్యవసాయ కార్మికుల హక్కులు కాలరాయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిగా పెట్టుకున్నాయి : సలిగంజి వీరస్వామి

తుర్కపల్లి, నవంబర్ 30(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండల కేంద్రంలోని జెయం ఫంక్షన్ హాల్ లో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మికుల హక్కులు కాలరాయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిగా పెట్టుకున్నయని, పేద ప్రజలు, ఉపాధి కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని ఆయన అన్నారు. మండలంలో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి పేద ప్రజలకు భూములు అందించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పలుకుబడితో భూ కబ్జాలు చేసే వాళ్లను ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించాలని, రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల అభివృద్ధికై ప్రభుత్వాలు పాటుపడాలని కోరారు.అనంతరం మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చేనూరి కైలాష్, ప్రధాన కార్యదర్శిగా పాంగల బాలరాజ్, సహాయ కార్యదర్శిగా సిలువేరు రజిత, చీనూరి పెంటయ్య, ఉపాధ్యక్షులుగా పట్నం అంజయ్య, బానోతు లక్ పతి, సిలువేరు స్వరూప, కోశాధికారిగా కొండ అంజమ్మ, కాశబోయిన పెద్దులు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, సీనియర్ నాయకులు గుంటుపల్లి సత్తయ్య,బొట్టు భూమయ్య, పాండాల బిక్షపతి, గడ్డమీద రాములు, గుజుక మహిపాల్, భత్తుల కుమార్, నాగారం కిష్టయ్య, నీలం జాంగిర్,భానోత్ యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్నగర్ తరలి వెళ్లిన అన్నదాతలు



మునుగోడు నవంబర్ 30 (నిజం న్యూస్):మహబూబ్నగర్ జిల్లా బూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్లో నిర్వహిస్తున్న రైతు పండగ సదస్సుకు మండలంలోని వివిధ గ్రామాల రైతులు శనివారం తరలి వెళ్లారు. మండల వ్యవసాయశాఖ అధికారిని పద్మజ ఆకుపచ్చ జెండా ఊపి రైతులు వెళుతున్న బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమిస్తాన్పూర్లో రాష్ట్ర స్థాయి రైతు పండుగను నిర్వహించడం జరిగింది, ఈ సదస్సులో రైతులకు అవసరమైన 150 రకాల ప్రదర్శనలు ఉంటాయన్నారు. వ్యవసాయానికి వినియోగించే అధునాతన పరికరాలను ప్రదర్శించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతు సదస్సులో పాల్గొన్న రైతులకు అధునాతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన చేసుకోవడం సులభతరం అవుతుందని అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు మండలం వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు వజీద్, నర్సింహ్మ లు పాల్గొన్నారు...

## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం ,నవంబర్ 30,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం కడపగండి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రామకోటి నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల నరసింహ్మ,5000 ఐదు వేల రూపాయలు, బానోత్ కిషన్ నాయక్ 5000,ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు మందుగు బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,మండల అధ్యక్షులు శ్రీను నాయక్,మర్రి బావి తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్,వాకుండోత్ సుధాకర్,అనిల్,మోహన్,రాము,గణేష్,శ్రీను, లక్ష్మణ్,పార్టీ కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు రగ్గులు,గీజర్లు ఏర్పాటు చేయాలి -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ నేత లింగంగౌడ్ విజ్ఞప్తి



మిర్యాలగూడ నవంబర్ 30(నిజం న్యూస్) చలికాలంను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రగ్గులు,స్వెటర్లు పంపిణీ చేయాలని గ్రీజర్లు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులు చలికి గజగజ వణికిపోతున్నారని చాలాచోట్ల విద్యార్థులకు దుప్పట్లు ఇంకా పంపిణీ చేయలేదని గత సంవత్సరం ఇచ్చిన వాటితోనే సర్దుకుంటున్నారని అవి కూడా నాణ్యతలేనివేనని అన్నారు. చలి ఎక్కువగా ఉన్నందున విద్యార్థులకు రగ్గులు స్వెటర్లు పంపిణీ చేయాలి.అంతేగాకుండా ఉదయం చల్లని నీటితో స్నానం చేయాలంటే విద్యార్థులు చలికి గజ గజ వణికిపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం గీజర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసుకుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి బాలికల వసతి గృహ సంక్షేమ శాఖ అధికారి కవిత హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రమాదవశత్తు కరెంటు స్తంభం నుండి జారిపడిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికోటి శేఖర్ ఆర్థిక సహాయం



మునుగోడు నవంబర్ 30 (నిజం న్యూస్): మునుగోడు మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన మహేశ్వరం అరవింద్ (30 గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు కరెంటు స్తంభం మీది నుండి జారి కింద పడి కాలు విరగడంతో వైద్య చికిత్స కోసం నల్గొండ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆసుపత్రి వైద్య ఖర్చుల కోసం తన వంతు ఆర్థిక సహాయంగా రూ.10,000/- నగదును వారికి అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికోటి శేఖర్ ఈ కార్యక్రమంలో బండ తిమ్మాపురం మాజీ సర్పంచ్ రెవెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు...

## హనుమాన్ పేట పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ, నవంబర్ 30(నిజం న్యూస్). 2024 డిసెంబర్ 1వ తేదీ, ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 33/11 కేవీ ఎఫ్సిఐ సబ్ స్టేషన్ నుండి వచ్చే 11 కేవీ హనుమాన్ పేట ఫీడర్ పరిధిలో రోడ్డు వెండింగ్ పనులు నిర్వహించబడనున్నాయి.ఈ కారణంగా బజాజ్ ఎలక్ట్రానిక్స్ కాంప్లెక్స్, కాకతీయ స్కూల్ బజార్, వర్షిత హాస్పిటల్ బజారు, సినప్స్ కాలేజ్ బజార్, మధు హాస్పిటల్ బజారు, జనతా బుక్ స్టాల్ వరకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది.పైన పేర్కొన్న ప్రాంతాలకు సంబంధించిన వినియోగదారులు ఇది గమనించి, తగిన ఏర్పాట్లు చేసుకుని సహకరించగలరని మిర్యాలగూడ టౌన్-2 ఏఈ నందన రవీందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## - ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి
- కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి
- నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసి
- చింతపల్లి నవంబర్ 30 నిజం చెపుతాం.



ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లికి, ముత్యాలమ్మ తల్లి కి మకర తోరణాల ప్రతీష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.మకర తోరణాల దాతలు దెంది శోభ వెంకట్ రెడ్డి,దెంది వినోదమ్మ జంగారెడ్డి గార్లకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.గత పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించిందని ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు.ఈ సారి కూడా నిర్విఘ్నంగా ప్రభుత్వ పథకాలు అన్ని అంది, ప్రభుత్వ కార్యకలాపాలు ఆటంకాలు లేకుండా కొనసాగాలని మనసారా ఆ భగవంతుని ప్రార్థించునట్లు ఆమె తెలిపారు.ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమలో గొల్లపల్లి శివ స్వాములు,నక్కనమోని పరమేష్,కేతావత్ జగన్ నాయక్,శ్రీను నాయక్ పరమేష్ నాయక్,అనంతుల మల్లేష్,అనంతుల కాటమయ్య,శ్రీకాంత్ ,శివ,వెంకట్ రెడ్డి,బుచ్చి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నారయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




ఆలేరు నవంబర్ 30 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో రైతు పండుగ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు పాల్గోన్నారు.ఈ రైతు పండుగ వేడుకల్లో కొలనుపాక చౌరస్తా నుండి ట్రాక్టర్ లో రైతులతో కలసి కలెక్టర్ హనుమంతరావు తో పాటు స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదిక వద్దకు ఐలయ్య వెళ్లారు.ఈ సందర్భంగా రైతు వేదిక లో సమావేశం నిర్వహించి రైతులను ఉద్దేశించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి చర్చిస్తూ రైతుల అభిప్రాయలు సేకరించారు.అనంతరం మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న రైతు పండుగ బహిరంగ సభలో పాల్గొని రేవంత్ రెడ్డి మాట్లాడిన అంశాలను వీక్షించారు.అనంతరం బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు పెద్దపీట వేశారని,రైతులకు రుణమాఫీ చేసి చెప్పిన మాట నిలబెట్టుకున్నారన్నారు.రాష్ట్రంలో ఈ ఖరీఫ్ లో 66.77 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయిందన్నారు.2 లక్షల రుణమాఫీ 18 వేల కోట్లు తో 24 లక్ష మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు.7625 కోట్లతో రైతు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు.10444 కోట్లతో ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగిందని.1433 కోట్ల రైతు బీమా అందిచరన్నారు. 10547 కోట్లతో ధాన్యం కొనుగోళ్లు జరిగాయని,యాదాద్రి లో 293.68 కోట్లు రూపాయల రుణమాఫీ జరిగిందని.ఆలేరు నియోజకవర్గంలో 201.93 కోట్ల రుణమాఫీ చేశారన్నారు.11,690 మంది రైతులకు 111.65 కోట్లతో సిఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయబోతున్నారు.500బోనస్ తో ఎకరానికి 10 నుండి 12 వేల రుపాయాల లాభం చేకూరుతుందని,సన్న బియ్యం బోనస్ 365 మందికి 86 లక్షలు చెల్లించటం జరిగిందన్నారు.కావున గత ప్రభుత్వం చెప్పుడు మాటలతో కాలం గడిపిందన్నారు.ఆలేరు నియోజకవర్గంలో ప్రతి చెరువు నింపేందుకు కృషి చేస్తామన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో 2,25,000 వేల ఎల్ఓసి



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 30,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం చెందిన పి,యాదయ్య తండ్రి ఎల్లయ్య,కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సహకారంతో 2,25,000 వేల రూపాయల ఎల్ ఓసి,న మంజూరు అయింది.ఎల్వోసి,నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీను నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు చంద్ర రెడ్డిలు,అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన కు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య



మునుగోడు నవంబర్ 30 (నిజం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలలు సత్తా చాటి చూపాలనీ మాల మహానాడు మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య పాల్గొని మాట్లాడారు..రేపు జరిగే సింహగర్జనకు ప్రతి కుటుంబం నుండి ఒక్కొక్కరు చొప్పున వచ్చి సభను విజయవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల సత్తా చూపించాలని, మన పిల్లల భవిష్యత్తు కోసం భావితరాల కోసం జరుగుతున్న ఈ సంగ్రామంలో అంబేద్కర్ వారసులు, మేధావులు యువత,రాజకీయ పార్టీలకు అతీతంగా,వివిధ సంఘాల నేతలు,పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో రెడ్డిమల్ల యాదగిరి,మహేశ్వరం గాలయ్య,అద్దంకి రామలింగయ్య,వర్జాల పరమేశ,రెడ్డిమల్ల వెంకన్న, మహేశ్వరం ఆంజనేయులు,అద్దంకి పాపయ్య,జిల్లా,మండల,నాయకులు పాల్గొన్నారు...

## విజ్ఞాన్ పాఠశాలలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

-ఎమ్మెల్సీ శ్రీనివాస్,మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అమర్




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 30(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక పహడి నగరంలో గల విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, కవి,గాయకుడు,దేశపతి శ్రీనివాస్,మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవులపల్లి అమర్ పాల్గొని మాట్లాడుతూ... మానవ సంబంధాలు, విద్యార్థులపై సెల్ ఫోన్ల ప్రభావం,విద్య,విధానం మరియు తల్లిదండ్రుల పాత్ర అనే అంశాలపై చర్చించి తల్లిదండ్రుల యొక్క అభిప్రాయాలను సేకరించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హై స్కూల్ కరెస్పాండెంట్ పి పురేందర్ రెడ్డి విజ్ఞాన్ ఐఐటి పాఠశాల ప్రిన్సిపల్ అపర్ణ,విజ్ఞాన్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ స్వాతి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎట్టమ్మ గారి మృతహదేనికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

మోటకొండూరు: నవంబర్ 30(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కేంద్రంలోని రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భూమండ్ల ఐలయ్య గారి తల్లి భూమండ్ల ఎట్టమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందారు.శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆమె మృతహదేనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆలేరు వ్యసాయ కమిటీ డైరెక్టర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా గేమ్స్ కు వేధికగా హైదరాబాద్

2026లో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 30(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు ఖేలో ఇండియా%-%2026 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా సానుకూలంగా స్పందించింది. వచ్చే ఏడాది నిర్వహించేలా ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేసినా 2025లో బిహార్‌లో నిర్వహించేలా ఇప్పటికే నిర్ణయం జరగడంతో 2026లో హైదరాబాద్‌లో నిర్వహించేందుకు కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ సింగ్ మాండవీయ సానుకూలంగా స్పందించి సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డికి హామీ ఇచ్చారు. రాతపూర్వక విజ్ఞప్తిని జితేందర్‌రెడ్డి గురువారం (నవంబరు 28) కేంద్ర మంత్రికి అందజేసి వివరించగా పై స్పష్టత లభించింది. హైదరాబాద్ నగరంలో 32వ జాతీయ క్రీడలు (2002లో),ఆఫ్రో ఆషియన్ గేమ్స్, 7వ మిలిటరీ గేమ్స్ సహా అనేక జాతీయ స్థాయి పోటీలు జరిగాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ లేఖలో ప్రస్తావించారు. క్రీడా రంగానికి గత పదేండ్ల పాలనతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదని,జాతీయ స్థాయి పోటీలను నిర్వహించడానికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ఆ లేఖలో సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఆర్థికంగా మాత్రమే కాక అనేక రంగాల్లో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ప్రత్యేక గుర్తింపు సాధించిందని,ఇకపైన క్రీడా పోటీల నిర్వహణతో పాటు భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన అవగాహనతో ఉన్నదని జితేందర్ రెడ్డి గుర్తుచేశారు.

## పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగు తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే: బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి:నవంబర్ 30(నిజం న్యూస్)మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి రైతులకు సాగు త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ) అన్నారు. అడవిదేవులపల్లి మండలంలో నిర్మాణం జరుగుతున్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను శనివారం రోజున అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ను త్వరితగతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులను ఎమ్మెల్యే (బి ఎల్ ఆర్ ) ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనిని పదేపదే వాయిదా వేయకుండా పనిని త్వరగా పూర్తిచేయాలని అదేవిధంగా వారికి నిధుల కొరత లేకుండా ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,నల్లగొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి,యొక్క సహకారంతో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎ టువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని కాంట్రాక్టర్లకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మండల పార్టీ అధ్యక్షులు రామావత్ బాలు నాయక్, దశరథ నాయక్, చిట్యాల గ్రామ ప్రజలు,మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డు మరమ్మత్తులు



సంస్థాన్ నారాయణపురం,నవంబర్30,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం కడిలబావి తండ గ్రామపంచాయతీ లో భాగమైన మారుమూల ప్రాంతం ఐదుదోనాల తండ.ఆ గ్రామానికి రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడంతో అంతా గుంతల మయంగా మారడంతో గ్రామ ప్రజలు రాత్రింబవళ్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సభావట్ గోవర్ధన్ నాయక్,పటేల్ చెరువు తండ,జనగాం,రోడ్డు నుంచి ఐదుదోనాల తండా వరకు ఆ రోడ్డు మరమ్మత్తు పనులను శనివారం రోజు ఆ గ్రామం ప్రజలతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లచ్చు నాయక్,దేవా నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రామ చందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## అమరుల బలిదానం మరువలేనిది

సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్



ఆలేరు నవంబర్ 30 (నిజం చెపుతాం)

తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కాటమయ్య నగర్ లో సిపిఎం పట్టణ సీనియర్ నాయకులు మొరిగాడి అశోక్ జెండావిష్కరణ చేశారు.అనంతరం శాఖ కార్యదర్శి మొరిగాడి రమేష్ అధ్యక్షతన కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ 1947 నవంబర్ 29 రోజున తెలంగాణ ప్రాంత విముక్తి కోసం ఈ ప్రాంతంలో ఐదుగురు అమరవీరులు నేలకొరిగిన రోజు అని చరిత్రలో ఇది చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.సాయుధ పోరాటం కొనసాగుతున్న కాలంలో 1947 నవంబర్ 29న కొలనుపాక రోడ్డు నుండి రైల్వే గేట్ వరకు వచ్చిన కమ్యూనిస్టుల ర్యాలీని గేటు వేసి అడ్డుకొని రజాకారులు అప్పటి పోలీసులు కమ్యూనిస్టుల ర్యాలీపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో ఎలగందుల లక్ష్మీనారాయణ చిన్నం సాయిలు,బిర్రు నారాయణ,పూసలోజు వీరయ్య,రోడ్ల పుల్లయ్య లు వీరమరణం పొందారని అన్నారు.ఈ ప్రాంత విముక్తి కోసం అయిదుగురు అమరులు అసువులు బాసిన రోజు అని మన స్వేచ్ఛ కోసం మన స్వాతంత్రం కోసం పోరాటాలు జరిపి ప్రాణ త్యాగం చేసిన అమరులను స్మరించుకోవడం నేటి తరం బాధ్యత అని అన్నారు.సిపిఎం మూడవ జిల్లా మహాసభ సందర్భంగా డిసెంబర్ 15వ తేదీన చౌటుప్పల్ పట్టణంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఘనగాని మల్లేశం,మొరిగాడి అంజయ్య,కాసుల నరేష్,మాదాని నవీన్,ఎండి ఖలీల్,ఎండి మతిన్,ఘనగాని కిష్టయ్య,గొడుగు దాసు,ఘనగాని రాజు,చెక్క పరశు రాములు,ఎండి.అఖిల్,ఐలి వెంకటేష్,ఘనగాని భాగ్యమ్మ,ఐలి అంజమ్మ మహిళలు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా 29వ తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట అమరవీరుల సంస్మరణ దినోత్సవం



సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్

ఆలేరు నవంబర్ 30 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గుండ్ల గూడెం గ్రామం లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులను సంస్మరిస్తూ వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం ప్రభుత్వానికి,దొరలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆలేరు ప్రాంతం కీలక భూమిక పోషించిందని,ఈ ప్రాంత ప్రజల బానిసత్వం,వెట్టి చాకిరి విముక్తి కోసం,భాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అన్న బడుగు జనం చేత బంధుకులు పట్టించి,నైజాం నవాబు పీచ మనిచిన గడ్డ ఇది అని అన్నారు.వేలాది ఎకరాల భూములను పంచి జాగీర్దార్ల,భూస్వాముల,జమిందార్ల దోపిడీని అరికట్టిన చరిత్ర కమ్యూనిస్టులది అని అన్నారుకార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మిట్ట శంకరయ్య ,మండ సభ్యులు మేకల రాజు,రాములు నాయక్, కోల సదా నందం,మడిపల్లి ఆంజనేయులు, ఈదునూరి కిష్టయ్య,నరసింహ, చంద్రయ్య,ఉపేంద్ర, పార్వతమ్మ,సోములు,పోచమ్మ,అండాలు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థుల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి




ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్

ఆలేరు నవంబర్ 30 (నిజం చెపుతాం)

ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్ పిలుపులో బాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శారజిపేట,టంగుటూరు,కొల్లూరు గ్రామలోలో మరియు పట్టణ కేంద్రంలో ఎస్.ఎఫ్. ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడుతూ గత నెల రోజుల నుండి రాష్ట్రం లో గురుకులాల్లో,ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి చనిపోతూ ఉంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్రం లో వరుస ఘటనలతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతూ ప్రాణాలు పోతున్నాయని అన్నారు.వెంటనే రాష్ట్రం లో అన్ని గురుకుల,ఆశ్రమ హాస్టల్స్ లో విచారణకు పంపివ్వాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఎఫ్ మండల అధ్యక్ష,ఉపాధ్యక్షులు,సహాయకార్యాధర్శి కందుల నాగరాజు,కాముని ప్రణయ్,చింతకింది మల్లికార్జున్,సభ్యులు కంతి రాజ్ కుమార్,కే.కర్ణకార్ ,ఏ.మధు, పి.ప్రదీప్,జే.సందీప్, పీ.కిషోర్.ఏ.వంశి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రిపోర్టర్ సింగం కృష్ణ



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 30,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని అయన నివాసంలో మర్యాద పూర్వకంగా రిపోర్టర్ సింగం కృష్ణ కలిశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న...



తిరుమలగిరి (సాగర్ )నవంబర్ 30 (నిజం న్యూస్)

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్ అన్నారు. శనివారం స్థానిక గ్రేట్ వే పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొని ఎంతోకాలంగా విద్యాబోధన చేస్తున్న పాఠశాల యాజమాన్యం మరియుఉపాధ్యాయులకు ఆయన చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు, చెకుముకి కన్వీనర్ వంగూరి శ్రీనివాస్ కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.సహాయం చేయడానికి ఆస్తి అంతస్తులు డబ్బు హోదా అవసరం లేదని మంచి మనసుండాలని నిరూపిస్తున్నాడు. ఇప్పటివరకు మండల కేంద్రంలో అన్ని వర్గాల పేద ప్రజలకు, ఆపదలలో ఉన్నవారికి, కొత్తగా వివాహం చేసుకుంటున్న నూతన వధూవరులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. , షేక్ బషీర్, ఎడవెల్లి శ్రీనివాస్, సయ్యద్ బాబా, రాజశేఖర్,సి. హె. చ్ మంజుల,సరిత, శోభ,మోక్షారాణి, లక్ష్మీ, మల్లీశ్వరి, వహీదా, రాధిక, మంజుల, భాను సుల్తానా,మంజుల, ఎం. కళ్యాణి, రాజ్యలక్ష్మి,హాస్టల్ వార్డెన్లు జి. అరుణ,సిహెచ్ సింహాద్రి, పి ఈ టి లు ప్రవీణ్ కుమార్,లచ్చు నాయక్, ఆయాలు సరిత, నాగమ్మ, జూపల్లి మట్టయ్య, గ్రామస్తులు షేక్ గాలీబ్, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులుగా ...పుట్టడమే మా పాపమా



ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ అధికారులు ...?

రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

తిరుమలగిరి (సాగర్)నవంబర్ 30(నిజం న్యూస్)

విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ అన్నారు.శనివారం రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని పాఠశాలలు బంద్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాసిరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు.గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు.వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రంగ,శివ,మహేష్,బ్రమ్మం,వినయ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరులో రైతు పండుగ మహా సభ: బస్సులను ప్రారంభించిన బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ నవంబర్ 30 (నిజం న్యూస్)

ఈ రోజు పాలమూరు జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబోయే రైతు పండుగ మహా సభకు నేరుగా వెళ్లే రైతుల బస్సును మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జండా ఊపి ప్రారంభించారు. మహబూబ్‌నగర్ సమీపంలోని భూత్పూర్ వద్ద 36 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సభలో వ్యవసాయ యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పశుసంవర్ధక శాఖ తదితర అంశాలకు సంబంధించిన 150 స్టాళ్లను ఏర్పాటు చేశారు.

సభ ముఖ్య ఉద్దేశం రైతుల సమస్యలు పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు, గ్యారెంటీలను ప్రజలకు వివరించడం. సభ అనంతరం పలు కొత్త పథకాలు ప్రకటించనున్నట్లు సమాచారం.

## హనుమాన్ పేట నుండి అవంతిపురం వరకు పాదయాత్ర - హిందూ ఐక్యత కోసం సంకీర్తనలు



మిర్యాలగూడ నవంబరు 30 (నిజం న్యూస్)

హనుమాన్ పేట శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నుండి అవంతిపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్రగా హిందూ ధర్మ పరిరక్షణకు నడుచుకుంటూ నగర సంకీర్తనలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పాదయాత్రను హనుమాన్ పేట రామాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి కూరపాటి సాంబశివరావు మాట్లాడుతూ, దేశంలో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, హిందూ శక్తి ఐక్యత కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. సనాతన ధర్మం, దేవతల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం కలిగించేందుకు రామాలయం వేదికగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

## డిసెంబర్ 5, 6న ఢిల్లీ బీసీ మహాగర్జన

మిర్యాలగూడ నవంబర్ 30 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ కాలేజీలో బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డిసెంబర్ 5, 6న ఢిల్లీలో జరగబోయే బీసీ మహాగర్జన సదస్సు విజయవంతం చేయాలనే ఉద్దేశంతో బీసీ జేఏసీ నాయకులు, విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కో-కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్, టిడిపి నాయకులు చవల వెంకటేశ్వర్లు యాదవ్ తదితరులు ర్యాలీలో పాల్గొని బీసీల హక్కుల సాధన కోసం సంఘీభావం వ్యక్తం చేశారు.

## పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



ఆలేరు నవంబర్ 30 (నిజం చెపుతాం)

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు ప్రాణ త్యాగం చేసిన అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ ఉద్యోగాన్ని మరియు ప్రాణాన్ని ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ కొరకు తృణ ప్రాయంగా వదిలినా,మలి దశ తెలంగాణ ఉద్యమం తొలి అమరుడు అయినా పోలీస్ కిష్టయ్య తెలంగాణ ఉద్యమం చరిత్ర లో చిరస్మరణీయులు అని చెప్పారు.

## బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీ చరణ్‌కు డీఎస్పీ రాజశేఖర్ రాజు సత్కారం



మిర్యాలగూడ నవంబర్ 30 (నిజం న్యూస్)

హైదరాబాద్‌లోని రైల్వే మిక్స్డ్ హై స్కూల్ ప్రాంగణంలో నవంబర్ 22 నుంచి 24వ తేదీ వరకు జరిగిన తెలంగాణ స్టేట్ ఎస్జీఎఫ్ అండర్ 19 బాక్సింగ్ టోర్నమెంట్‌లో మిర్యాలగూడకు చెందిన పసుపులేటి శ్రీ చరణ్ గోల్డ్ మెడల్ సాధించి తన ప్రతిభతో రాష్ట్రాన్ని గర్వించజేశాడు.ఈ సందర్భంగా మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తన కార్యాలయంలో శ్రీ చరణ్‌ను మరియు ఆయన కోచ్ ఈ రవీందర్‌ను శాలువాలతో సత్కరించి అభినందించారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, “శ్రీ చరణ్ వంటి యువ క్రీడాకారులు కష్టపడి సాధించిన ప్రతిభ తెలంగాణ క్రీడా రంగానికి మానవాళి సందేశంగా నిలుస్తుంది. మీ కృషి మరింత మంది యువతను క్రీడల వైపు ఆకర్షిస్తుంది” అని అన్నారు.కోచ్ ఈ రవీందర్ మాట్లాడుతూ, “శ్రీ చరణ్ కృషి, పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైంది. అతని భవిష్యత్తులో ఇంకా ఎన్నో మెడల్స్ రావాలని ఆశిస్తున్నాను” అని తెలిపారు.కోచ్: ఈ రవీందర్ఫోన్: 9959196986ఈ విజయం మిర్యాలగూడ యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించి, భవిష్యత్తులో వారి విజయాలకు ప్రేరణగా నిలుస్తుంది.

## పాలమూరు లో రైతు పండుగ..



పండగకి బయలుదేరినా తుర్కపల్లి రైతులు.

తుర్కపల్లి,నవంబర్ 30(నిజం చెపుతాం):

పాలమూరు జిల్లాలోని అమిస్తాపూర్ లో జరుగుతున్న ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ రైతు పండుగ కార్యక్రమానికి ఆలేరు మార్కెట్ కమిటీ చేర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల రైతులు శనివారం బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమం నికి అధికారులు మండల వ్యవసాయ అధికారిని ఉమాశ్రీ, ఏఈవోలు ఉమారాణి, దివ్య, పృద్వి, వెలుగు సిసి పరశురాం, రైతులు ఉన్నారు.

## విద్యార్థుల మరణాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా...



**ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదు.**

**ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు ధరావత్ జగన్ నాయక్.**

తుర్కపల్లి, నవంబర్ 30(నిజం చెపుతాం) :

రాష్ట్రంలో మధ్యాహ్న భోజనంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వ నిరసిస్తూ విడాలి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని....ఎస్ ఎఫ్ ఐ,ఏ ఐ ఎస్ ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్ పిలుపు మేరకు తుర్కపల్లి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల బంధు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ల, ఆత్మహత్యల కలకలాలు సంచలనం రేపుతున్న ఏ మాత్రం కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విద్యార్థుల హత్యలు కాదు ప్రభుత్వ హత్యలుగా ప్రత్యక్షంగా కనబడుతున్నాయి అని వారు అన్నారు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ మరణాలు సంచలనంగా కనబడుతున్న అధికారులు ప్రభుత్వ మంత్రులు ,ముఖ్యమంత్రి ఎవరికి కూడా సోయలేకుండా కేవలం వారి సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం మాత్రమే తాపత్రయపడుతున్నారు తప్ప విద్యార్థుల సమస్యలపై ఏమాత్రం కూడా ఎవరు స్పందించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం పైన వారు మండి పడ్డారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సరిపడా నిధులు ఇవ్వడం లేదని, దాని ద్వారా కాంట్రాక్టర్లు నాసిరకమైన సరుకులను పాఠశాలలకు అందిస్తూ విద్యార్థుల మరణానికి ప్రత్యేక కారణంమవుతున్నారని .కేవలం కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి సంబంధించిన వారు కాంట్రాక్టర్లుగా ఉండడం ప్రభుత్వ అండదండలతో విద్యార్థులను బలి తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులని ఏమాత్రం కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరించడం సిగ్గు చేటు అని అన్నారు, ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి నిధులు కేటాయించి, ప్రభుత్వ పాఠశాల భవనాలు పూర్తి శిదిలావస్థ లోని వాటికి నూతన భవనాలు ఏర్పాటు చేయాలని గురుకులాలకు,హాస్టల్ నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు వెంకటేష్ ,రాంచరణ్,అన్వేష్, శివ కుమార్,రాజేష్,మణికంఠ,సిద్దు,అఖిల్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్, శ్రీనివాస్ నగర్ రెసిడెన్షియల్ హాస్టల్స్ లో ఆకస్మిక తనిఖీలు

మిర్యాలగూడ, నవంబర్ 30(నిజం న్యూస్). గౌరవ సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం మిర్యాలగూడలోని అశోక్ నగర్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ (గర్ల్స్) మరియు శ్రీనివాస్ నగర్ మహాత్మ జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.ఈ తనిఖీలలో మిర్యాలగూడ ఆర్డీవో కె. రాజశేఖర్ రాజు, ఎమ్మార్వో, మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, జిల్లా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. హాస్టల్ గదులు, పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు.

విద్యార్థులు తమ సమస్యల్ని అధికారులు దృష్టికి తీసుకురావడంతో వెంటనే సంబంధిత చర్యలు తీసుకునేలా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ శుభ్రత, భోజనాల నాణ్యత, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పరిశీలనలో గుర్తించిన అంశాలుహాస్టల్ గదుల శుభ్రత గురించి విద్యార్థుల అభ్యంతరాలు.భోజనాల నాణ్యత, హాస్టల్ నిర్వహణ లోపాలపై చర్చ.

విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారుల దృష్టి.ఈ తనిఖీలకు సంబంధించి పూర్తి నివేదిక త్వరలో అధికారులు సబ్ కలెక్టర్ గారికి అందజేయనున్నారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్మిర్యాలగూడ టూ టౌన్.

## రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

తుంగతుర్తి పీఏసీఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు




తుంగతుర్తి నవంబర్ 30 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం కార్యాలయంలో శనివారం రైతు పండుగ సంబరాల్లో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ.. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సొసైటీ ద్వారా రైతులు విత్తనాలు ఎరువులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు...

## హుజూర్ నగర్ రింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి -



హుజూర్ నగర్ నవంబర్ 30 నిజం చెపుతాం

నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మాత్యులు-నలమాద ఉత్తంకుమార్ రెడ్డి

హుజూర్ నగర్ సమగ్ర అభివృద్ధి కొరకు హైదరాబాద్ లోని ఉత్తంకుమార్ రెడ్డి నివాసంలో హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి కలిసిన నేపథ్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించారు. హుజూర్ నగర్ లోకల్ లో ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి అని కోర్టు వివాదంలో ఉన్నటువంటి ఇండ్ల యజమానులను పిలిపించి వారితో మాట్లాడి తక్షణమే రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని హుజూర్నగర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కొరకు 28 వార్డులలో ప్రణాళికలు తయారు చేయాలని, మున్సిపాలిటీ మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి బేషజాలకు పోకుండా అభివృద్ధి విషయంలో అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్లాలని, రాష్ట్రంలోనే హుజూర్నగర్ మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 19 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వల్లపుదాస్ కృష్ణ గౌడ్ ,25వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సులువ చంద్రశేఖర్, యువ నాయకులు పార సాయి నాయుడు, రాజా పాల్గొన్నారు

## ఇరుముడితో అయ్యప్ప దర్శనానికి బయలెల్లిన అయ్యప్ప స్వాములు



చిలుకూరు మండలం నవంబర్ 30 నిజం చెపుతాం:

మండల కేంద్రంలోని శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మాలాధారణ స్వాములు 41 రోజు దీక్ష పూర్తి చేసుకుని ఇరుముడితో శబరిమలైలో అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరినారు శనివారం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నేడు అయ్యప్ప మాల ధారణ స్వాములు ఇరుముడితో అయ్యప్ప దర్శనానికి బయలుదేరారు అర్చకులు సిరికొండ అనంత కృష్ణమాచార్యులు, సిరికొండ పృథ్వి ఆచార్యులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హాస్టల్లో పాఠశాలల్లో సమస్యల పరిష్కారంలో విఫలమైన ప్రభుత్వం



పెన్ పహాడ్ నవంబర్ 30 నిజం చెబుతాం:

రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలు పాటించకుండా విద్యార్థుల జీవితాలతోటి చలగాటమాడుతూ అనేక గురుకుల పాఠశాలలో ఆశ్రమ పాఠశాలలో కస్తూర్బా పాఠశాలలో ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఈరోజు పెన్పహాడ్ మండలం లింగాల గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలను తరగతులు బహిష్కరించి విద్యార్థులతో మాట్లాడుతున్న టిఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షులు రణ పంగ సైదులు మరియు బి ఎస్ పి పార్టీ నాయకులు రణపంగా శ్రావణ్ పూలే బిఎస్ఎఫ్ నాయకులు రణపంగా రాజేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎడగడుతూ విద్యార్థుల పట్ల ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు కార్యక్రమంలో విద్యార్థులు అనేకమంది పాల్గొన్నారు

## ప్రజా పాలన విజయోత్సవాలు



కోదాడ రూరల్ న్యూస్ కాపుగల్లు, నవంబర్ 30( నిజం చెపుతాం )

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ,రైతుల పండుగ కార్యక్రమం లో భాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ,నీటిపారుదల మరియు పౌరసరఫరా శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారు మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి గార్లకు రైతులు తెలుగు అభినందనలు తెలియజేసినారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా పిఎసిఎస్ చైర్మన్ శ్రీ నలజాల శ్రీనివాసరావు లి గారి నేతృత్వంలో రైతుల పండుగ సందర్భంగా సంఘ కార్యాలయంలో ఘనంగా రైతుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు ...

ఈ సందర్భంగా చైర్మన్ నలజాల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ...

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డిలి గారు డైరెక్టర్ రవిగారు , కార్యదర్శి షేక్ మౌలాలి గారు సుందర్ రావు గారు అంజిరెడ్డిగారు తిరుపతయ్య గారు సైదా భీక్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యవసాయంపై రైతులకు దృశ్య శ్రావణ మాధ్యమంలో సలహాలు సూచనలు



పెన్ పహాడ్ మండలం నవంబర్ 30 నిజం చెపుతాం:

సమగ్ర వ్యవసాయంపై రైతులకు దృశ్య శ్రావణ మాధ్యమంలో సలహాలు సూచనలు పెన్ పహాడ్ రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ఏర్పాటు చేసిన దృశ్య శ్రావణ మాధ్యమంలో రైతులు తిలకించినారు మహబూబ్ నగర్ లో రైతు పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది అందులో ముఖ్యంగా 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా, వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు మరియు సమగ్ర వ్యవసాయం చేస్తున్న రైతులను వీడియో రూపంలో రైతులకు చూపించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని రైతు వేదిక పెన్ పహాడలో వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా లైవ్ టెలి కాస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూముల భుజంగ రావు ,నీలకంఠం శ్రీనివాస్,దొంగరి కనకయ్య, కోక హుస్సేన్,మున్న జానకి రాములు ,వగ్గు సైదులు,ప్రవీణ్ ,రవీందర్ ,మండల వ్యవసాయ అధికారి బి.అనిల్ కుమార్ , ఏఈఓలు డి.సంధ్య, కె.మురళి,సియచ్. శ్రావణి,ఎస్.రాకేష్, లయోలా వ్యవసాయ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం అభినందనీయం



గరిడేపల్లి నవంబర్ 30 నిజం చెపుతాం:

మండల పరిధిలోని సాయిబాబా మందిరం ఆవరణలో గడ్డిపల్లి స్టేట్ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ధారావత్ సాయి చరణ్ ధర్మపత్ని వినుష వారి కుమారులు విజయ నవీన్ 100 మంది మాలధారణ స్వాములకు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధారావత్ సాయి చరణ్ ధర్మపత్ని వినుష మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణం చేయడం ఎంతో పుణ్యఫలమని, అటువంటి అయ్యప్ప మాలదారులకు అన్నదానం చేసే అవకాశం తమకి రావడం చాలా సంతోషకరమని అన్నారు. అయ్యప్ప ఆశీర్వాదాలు తమ కుటుంబంపై ఉండాలని అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి నమస్కరించారు కుటుంబ సభ్యులను అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప మాలధారులు వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గురుస్వాములు కన్న స్వాములు మాలాధారణ స్వాములు పాల్గొన్నారు....

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం .




నేరేడుచర్ల నవంబర్ 30 (నిజం చెపుతాం న్యూస్):

జిల్లా ప్రజా పరిషత్ దిరిశించర్ల ఉన్నత పాఠశాలలో ఈరోజు స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఈ స్వపరిపాలన దినోత్సవం లో పాఠశాల విద్యార్థులు కలెక్టర్గా డీ ప్రణవి డీఈవో లక్ష్మీ తేజశ్రీ హెడ్మాస్టర్ శ్రీవల్లి ఉపాధ్యాయులుగా విద్యార్థులు వివిధ పాత్రల్లో ఒకరోజు అధికారుల ఉపాధ్యాయుల పాత్రలను బాధ్యతగా తీసుకొని ఆయా పోస్టుల్లో వారు సంతృప్తిగా బాధ్యతలు నిర్వర్తించారు ఈ స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు ఉపాధ్యాయులకు ఆఫీస్ నిర్వహణ పోస్టులకు జరిగిన ఈ దినోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు పోషించిన పాత్రల్లో వారికి జడ్జిల ద్వారా ప్రథమ ద్వితీయ బహుమతుల కు అర్హులను నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుట్లూరి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించి బహుమతులను హెడ్మాస్టర్ చేతుల మీదుగా ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి శ్రీదేవి వల్లూరి శ్రీనివాసరావు జూకూరి శ్రీనివాస్ చల్లా ప్రభాకర్ రెడ్డి ఎన్ విజయకుమార్ బి శ్రీనివాస్ నూర్జహాన్ సైదాబీ నెల్సన్ ఇందిరా కృష్ణ మొదలవారు పాల్గొన్నారు

## రెమా బైబిల్ కాలేజ్ నాగపూర్ ఇండియా లో డిప్లమా గ్రాడ్యుయేషన్ పొందినదుర్గం కరుణ శ్రీ హెప్సిబా ప్రభాకర్



సూర్యాపేట నవంబర్ 30 నిజం చెపుతాం:

బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ సతీమణి దుర్గం కరుణ శ్రీ ( హెప్సిబా ) రెమా బైబిల్ కాలేజ్ నాగపూర్ ఇండియా,క్యాంపస్ నందు ఫౌండర్ /ప్రెసిడెంట్ రెవ. యన్.వై. థోరట్ మరియు డా. సంజయ్ మరియు కాతి థోరట్, రెవ. కెన్నెత్ డబ్ల్యూ హెగేన్ – రేమా ప్రెసిడెంట్ యు. యస్. ఏ.ల ద్వారా సిస్టర్ దుర్గం కరుణ శ్రీ (హెప్సిబా ) ప్రభాకర్ బైబిల్ ఆధ్యాత్మిక డిప్లొమా గ్రాడ్యుయేషన్, పరిశుద్ధత్మ యొక్క మార్గదర్శకత్వం డిప్లమా థియోలజి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ మరియు అభిషేకం పొందినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ పొందటం ఎంతో సంతోషం గా ఉందని.దేవుని పరిచర్య కొరకు నన్ను పురికొల్పి 6 వ తరగతి చదివిన నన్ను నా భర్త 10 వ తరగతి మరియు ఇంటర్ మీడియట్ చదివించి,ఇప్పుడు నాగార్జున విశ్వావిద్యాలయం గుంటూరు, దూర విద్యా కేంద్రం లో బి. ఏ. చదివిస్తూ, ఏమి రాని నన్ను ఇంగ్లీష్ మిడియంలో బైబిల్ కోర్స్ చదవటానికి ప్రోత్సహ పరిచిన నా భర్త గురించి ఎంత చెప్పిన తక్కువే అనీ అన్నారు.ఆలాగే నా కొరకు ప్రార్ధన చేసిన సంఘ బిడ్డలందరికి ప్రభు పేరట వందనాలు తెలుపుతూ,నేను బేతెస్థ మినిస్ట్రీస్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు

## తప్పుడు దుష్ప్రచారాలు మానుకోవాలి..చింతా కెజ్జమ్మ



కోదాడ, నవంబర్ 30 (నిజం చెపుతాం)

అసత్య ఆరోపణలు మానుకోవాలని చింత కేజ్జమ్మ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిన్న మెప్మా కార్యాలయంలో కొంతమంది ఆర్పీలు కావాలని నాపై దుష్ప్రచారం చేస్తున్నారని నేను ఆర్పీ గా మళ్ళీ విధులు స్వీకరిస్తే వారి అవినీతి బయటపడుతుందని కావాలనే బురద జల్లుతున్నారు అన్నారు. కొంతమంది ఆర్పీలు మండల సమైక్యలో అప్పులు తీసుకొని నేటికీ ఆ బాకీలు చెల్లించకుండా ఆర్పీలుగా కొనసాగుతున్నారు. గుడిబండ గ్రామానికి చెందిన ఓ మహిళ విజయసాయి సంఘంలో లోన్ తీసుకొని మరల కోదాడలో నాగ శివ సాయి సంఘంలో రెండవ లీడర్ గా కొనసాగుతుందని చెప్పారు. గాంధీ సమ భావన సంఘంతో నాకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు. గాంధీనగర్ కు చెందిన ఎస్ ఎల్ ఎఫ్ సత్యకుమారి, బాలాజీ నగర్ ఎస్ ఎల్ ఎఫ్ కు చెందిన పర్వీన్, అంబేద్కర్ కాలనీకి చెందిన ఎస్ ఎల్ ఎఫ్ సీతారాణి, మండల సమైక్యలో అప్పులు ఉన్నాయని అన్నారు ఈ సమావేశంలో కే విజయ, గంగ సుజాత ప్రశాంతి సుష్మ, షేక్ తజ్మత్, షేక్ అభినవి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మిల్లుల నుంచి బూడిద రాకుండా చేయాలి మహిళల నిరసన.



కోదాడ, నవంబర్ 30 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలో ఉన్న సాలార్జంగ్ పేటలో ప్రతి నిత్యం మిల్లుల నుంచి దుమ్ము, ధూళి,బూడిద వెలువడతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ మిల్లు నుంచి వచ్చే బూడిదను అరికట్టాలని నిరసన తెలిపారు. ఈ బూడిద వల్ల కంటిచూపు సమస్య వస్తుందని ఆ బూడిద పడటం వలన తాగునీరు కలుషితం అవుతున్నాయి వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీని పై వెంటనే సంబంధించిన అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవేదన వ్యక్తం చేస్తున్న సోమపంగు శోభన్, చీమ రేణుక , సోమపంగు రేణుక, కళ, రమణ, లింగమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహిస్తున్న.సిఐ జి.చరమందరాజు



హుజూర్ నగర్ నవంబర్ 30 నిజం చెపుతాం పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహిస్తున్న హుజూర్ నగర్ సర్కిల్. ఇన్స్పెక్టర్ జిచరమంద రాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిబ్బంది యొక్క మానసిక, శారీరక ఉల్లంఘన పని ఒత్తిడి నుండి ఉపశమనం కోసం మరియు క్రమశిక్షణ కోసం ప్రతి శనివారం పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహిస్తున్నాము. ఇట్టి పరేడ్ నందు హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని 5 గురు ఎస్సైలు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఉప్పల్ మిని శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు, అలరించిన శ్రీకృష్ణ పారిజాతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 30 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో గల మేరీల్యాండ్ రాష్ట్ర కేంద్రంగా ప్రముఖ నాట్య గురువు డాక్టర్ శుభ మార్వాడ ప్రణవ నాట్యం సంస్థ ను ఏర్పరచి ఎంతోమంది కూచిపూడి కళాకారులను తీర్చి దిద్దారు . ఆ శిష్యులతో శనివారం మినీ శిల్పారామం ఉప్పల్ యందు "శ్రీ కృష్ణ పారిజాతం" నృత్య ప్రదర్శన ఇచ్చారు. శ్రీకృష్ణుడిని కలవడానికి వచ్చిన నారదుడు రుక్మిణి దేవి కి పారిజాత పుష్పాన్ని ఇస్తాడు ఆ విషయం తెలిసి సత్యభామ అలుగుతుంది.అపుడు శ్రీకృష్ణుడు ఏకంగా పారిజాత చెట్టు నీ తీసుకొచ్చి సత్యభామ పెరట్లో నాటుతాడు. ఆ పుష్పాలు రుక్మిణి దేవి పెరట్లో వాలడం ఇద్దరికీ గొడవ జరగడం , సత్యభామ అహంకారాన్ని వీడి తప్పులు తెలుసుకొని కృష్ణుడిని వేడుకోవడం ఈ ఘట్టాలను కళాకారులూ ప్రనూష రెడ్డి, అంబికా శ్రీ, ప్రణవి, సంధ్య, నర్తించారు.గురువు గారు డాక్టర్ శుభ మార్వాడ నట్టువాంగం, పై సహకరించారు

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోప్రపంచ హెచ్ఐవి / ఎయిడ్స్ దినోత్సవ అవగాహన కార్యక్రమం

శేరిలింగంపల్లి, నవంబర్ 30 ( నిజం చెపుతాం ) : - చందానగర్ డివిజన్ పరిధిలో గల శ్రీ లేపాక్షి జూనియర్ కళాశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన జి.గురుప్రకాష్ (విశ్రాంత డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసరు, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అతి భయంకరమైన వ్యాధులలో హెచ్ఐవి ఒకటి అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ఈ వ్యాధి బారిన పడి ప్రతి సంవత్సరము వేలాది మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. దీనితో ఆర్థిక నష్టముతో పాటు అకాల మృత్యువు బారిన పడుతున్నారు. నష్ట నివారణకైన ప్రపంచ ఆరోగ్య సంస్థవారు ప్రపంచ వ్యాప్తంగా డిసెంబరు 1వ తేదీనాడు ఈ వ్యాధి వలన కలిగే అనర్థాలు మరియు ఈ వ్యాధి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన పెంచడమే దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఈ కారక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం సరైన మార్గాన్ని ఎంచుకోండి ఇది అంటువ్యాధి కాదు. హెచ్ఐవి అనగా హ్యూమన్ ఇమ్యూనో డెఫిషన్సీ వైరస్ . ఇది రోగనిరోధక వ్యవస్థపై దాడి చేసే వైరస్. శరీరానికి అంటువ్యాధులు, రోగాలతో పోరాడే సామర్థ్యాన్ని బలహీన పరుస్తుంది. హెచ్ఐవి సోకడానికి గల కారణాలు. ఇతరులతో రక్షణ లేకుండా సెక్స్ లో పాల్గొనటం, హెచ్ఐవి సోకిన వారు ఉపయోగించిన సూదులు, సిరంజిలు ఇతరులు వాడటం వలన, హెచ్ఐవి సోకినవారి రక్తాన్ని మరొకరికి ఎక్కించడం వలన, క్షురశాలలలో హెచ్ఐవి రోగికి ఉపయోగించిన బ్లేడ్లు ఇతరులకు ఉపయోగించడం వలన అలాగే హెచ్ఐవి ఉన్న తల్లుల నుండి పిల్లలకు సోకుతుంది. గర్భవతిగా ఉన్నప్పుడు, కాన్పు సమయంలో లేదా తల్లి పాల ద్వారా బిడ్డకు హెచ్ఐవి సోకవచ్చు. హెచ్ఐవి సోకిన మదర్ ఫ్యూ మెడిసిన్స్ వాడితే శిశువు కు సోకదు. పాజిటివ్ దగ్గరనుండి ఎయిడ్స్ వ్యాధిగా మారడానికి సుమారు 10నుండి 15 సంవత్సరముల సమయం పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు తెలుపుతున్నాయి. హెచ్ఐవి సోకినవారందరికి ఎయిడ్స్ వ్యాధి వస్తుందని చెప్పలేము. హెచ్ఐవి ఉన్న వారికి తరచుగా అంటువ్యాధులు, తీవ్ర స్థాయిలో ఇన్ఫెక్షన్లు సోకడం, రక్తంలో తెల్ల రక్త కణాలు (సీడీ 4 కణాలు) నిర్దిష్టమైన స్థాయికి మించి పడిపోతే ఎయిడ్స్ వ్యాధి సోకినట్లు వైద్యులు నిర్ధారిస్తారు. హెచ్ఐవి సోకిందని రక్త పరీక్షల ద్వారానే నిర్ధారించబడుతుంది. హెచ్ఐవి ని ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా ఎయిడ్స్ దశలక్షణాలను తగ్గించే చికిత్స ప్రారంభించవచ్చు ఎయిడ్స్ లక్షణాలు హెచ్ఐవి సోకిన తరువాత వివిధ దశలలో వివిధ లక్షణాలు కనిపిస్తాయి. తొలిదశలో లక్షణాలు బయటపడక పోవచ్చు. దీని వలన వ్యాధి నిర్ధారణలో జాప్యం జరుగుతుంది. అందుకనే వ్యాధిని త్వరగా గుర్తించడం అవసరమని డబ్ల్యూహెచ్వో హెచ్చరిస్తుంది. జ్వరము, తలనొప్పి, శరీరంపై దద్దుర్లు, గొంతునొప్పి, గొంతులో గగ్గలు దిగడం, బరువు తగ్గడం, త్వరగా అలసి పోవడం, అతిసారం, నోటి పుండ్లు, దురదలు టీబీ లాంటి లక్షణాలు ఉంటాయి. త్వరగా వ్యాధిని గుర్తించి చికిత్స అందించకపోతే తీవ్ర బాక్టీరియా ఇన్ ఫెక్షన్లు, కొన్ని రకాల క్యాన్సర్లు కూడా సోకవచ్చు అని అన్నారు. దీనికి చికిత్స లేదు. నివారణ ఒకటే మార్గం. వైరస్ ను అదుపు చేస్తూ దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించేందుకు మార్గాలు ఉన్నాయి. యాంటీ రెట్రో వైరల్ థెరపీ (అర్ట్ ) ద్వారా వైరస్ లక్షణాలను తగ్గించవచ్చు. ఈ చికిత్సలో భాగంగా వైద్యులు యాంటీ రెట్రో వైరల్ మందు (అర్ట్ ) లను సూచిస్తారు. ఈ చికిత్స హెచ్ఐవి ని నిర్మూలించక పోయినప్పటికి లక్షణాలను తగ్గించి రోగనిరోధక శక్తిని మెరుగుపరచేందుకు సహాయ పడుతుంది. హెచ్ఐవి సోకిన 10/15 సంవత్సరాలకు ఎయిడ్స్ కు గురయ్యే ప్రమాదముంది. ఎయిడ్స్ (యాకక్వైరెడ్ ఇమ్యూనో డెఫిషన్సీ సిండ్రోమ్ ) అనేది హెచ్ఐవి ఇన్ ఫెక్షన్ చివరిదశ. ఈ దశలో రోగనిరోధకశక్తి పూర్తిగా క్షీణిస్తుంది. శరీరానికి ప్రాణాంతక వ్యాధులతో పోరాడే సామర్థ్యం ఉండదు. ఆరోగ్యమే మహాభాగ్యము కావున కొన్ని జాగ్రత్తలు తీసుకున్నచో హెచ్ఐవి బారిన పడకుండా ఉండవచ్చు. కండోములు వాడటం, సుఖవ్యాధులు రాకుండా చూసుకోవడం, హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవడం, అలాగే కౌన్సులింగుకు హాజరుకావడం, సురక్షితమైన





రక్తాన్ని మాత్రమే ఎక్కించు కోవడం, యూజ్ అండ్ త్రో సిరంజులను ఉపయోగించడం, అలాగే షేవింగుకు కూడా క్రొత్త బ్లేడ్లను వాడటం లాంటి చర్యలతో పాటు డ్రై ఫ్రూట్స్, తృణధాన్యాలు, ఆకుకూరలలాంటివి ఎక్కువగా తీసుకోవాలి. వారు మానసికంగా బలహీన పడకుండా తరచుగా కౌన్సులింగు చేయించాలి. అలాగే మందులు క్రమం తప్పకుండా జీవితాంతం వాడాలి అని తెలిపారు. ఎయిడ్స్ రహిత సమాజానికై ప్రజలలో అవగాహన కల్పించడానికి ప్రభుత్వంతో పాటు పౌర సమాజం కూడా కృషి చేయాలి అని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులచేత ఎయిడ్స్ రహిత సమాజానికై కృషి చేస్తాము అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద రైతుల పండగ

### - రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం. గుండేటి గోపిక - జితేందర్ రెడ్డి

### - గత ప్రభుత్వంలో వడ్ల కొనుగోలులో చాలాలి అవకతవకలు జరిగాయి. గోళ్ళ తిరుపతి



వెల్గటూర్ నవంబర్ 30(నిజం చెపుతాం )వెల్గటూర్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి రైతు సంబరాలు పండగ జరిపారు. రైతులను రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, యూత్ అధ్యక్షులు పూదారి రమేష్, సందీప్ రెడ్డి, గుమ్ముల వేంకటేష్,సాయి, లాకుమాల్ల సాయి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి బస్తి కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తునం

శేరిలింగంపల్లి, నవంబర్ 30 ( నిజం చెపుతాం ) : - ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు కృషి. ఖాజగూడ లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీబాట. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఖజాగూడ లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలను కార్పొరేటర్ దృష్టికి ఖాజాగూడ కాలనీ వాసులు తీసుకొని రాగా వారు తక్షణమే స్పందించి అక్కడే ఉన్న జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులతో ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు.వెంటనే కొత్త భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ పనులను మరియు సీసీ రోడ్డులు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కృషి చేయడం నా ధ్యేయం" అని తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేంద్ర రెడ్డి, జిహెచ్ఎంసి ఏఈ రషీద్, ఎలక్ట్రికల్ ఏఈ లిఖిత,రంగారెడ్డి జిల్లా అర్బన్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు, కృష్ణ యాదవ్, సంజీవ,శేఖర్, దుర్గ రామ్, సీనియర్ నాయకురాలు భారతి భాయి,నిర్మల, ఇందిరా,జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి,



సూపర్వైజర్ పవన్, మహేష్ రెడ్డి,స్థానిక నేతలు, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



జూబ్లీహిల్స్ నవంబర్ 30 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో డిసెంబర్ 11న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ప్రకటించారు కార్పొరేటర్ కార్యాలయంలో జూబ్లీహిల్స్ పాస్టర్ ఫెలోషిప్ ఇతర ప్రతినిధుల సమక్షంలో ఈవెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు ఎస్పీఆర్‌హిల్స్‌లోని జీహెచ్ఎంసీ గ్రౌండ్స్‌లో సాయంత్రం 5 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి కల్వరి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ ప్రవీణ్ షారోన్ హాజరవుతారని తెలిపారు జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని క్రైస్తవులందరూ గ్రాండ్‌గా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఆనందకరమైన చిరస్మరణీయమైన వేడుకగా మార్చుకోవాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## జూబ్లీ హిల్స్‌లో ర్యాండ్ క్రిస్మస్ వేడుకలు



జూబ్లీహిల్స్ నవంబర్ 30 (నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ క్యాంపు కార్యాలయంలో జరగబోయే క్రిస్మస్ వేడుకల గురించి చర్చించడానికి సమావేశం జరిగింది జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం డిసెంబర్ 14వ తేదీన ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్స్‌లో జరగనుంది ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరం అధ్యక్షుడు బిషప్ డాక్టర్ కె. విద్యాసాగర్ కోశాధికారి బిషప్ జోసెఫ్ నాగేశ్వర్ వర్కింగ్ ప్రెసిడెంట్లు విజయ్ కుమార్ రాకేష్ జీవన్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు ఈ సమావేశంలో అడ్వకేట్ సలీమ్ బాబుతో పాటు పలువురు పాస్టర్లు సురేష్ బాబు శిరోమనేని ఎజ్రా రాకేష్ డేవిడ్ పిఎస్ డేవిడ్ పరదేశి ప్రభుదాస్ రాయల్ పీటర్ వినోద్ కుమార్ సోలమన్ రాజ్ పాల్ రమేష్ శామ్యూల్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు ఇతర హాజరైన వారిలో విలియం పీటర్ పాల్ బాబు రావు వసంత్ రావు ఫ్రాంక్లిన్ డేవిడ్ అబ్రహం ప్రశాంత్ జోసెఫ్ కపూర్ జయరాజ్ ఉన్నారు గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ జూబ్లీ హిల్స్‌లోని క్రైస్తవ సమాజాన్ని ఒకచోట చేర్చే గొప్ప సంతోషకరమైన సందర్భం అని వాగ్దానం.

## ఫ్యూచర్ సిటీలో రైతులకు ఇళ్ల స్థలాలు అంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్



శేరిలింగంపల్లి, నవంబర్ 30 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మసీదబందా సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఫ్యూచర్ సిటీకి భూములిచ్చిన రైతులకు ఇళ్ల స్థలాలు 600 ఎకరాల్లో 9 వేల మందికి అభివృద్ధి చేసిన ప్లాట్లు రైతులకు ఇస్తున్న లేఅవుట్ల సమీపాల్లో అసుపత్రి, గురుకులం, ఆధునాతన శిక్షణ కేంద్రం 13 వేల ఎకరాలు భూములు ఇచ్చిన కందుకూరు, యాచారం మండలాలకు. చెందిన రైతులు ఎకరాకు 120 చదరపు గజాలు పంపిణీ సొంతంగా ఇళ్లు కట్టుకోలేని వారికి ప్రభుత్వ ఏజెన్సీ ద్వారా ఇళ్ల నిర్మాణం అని చెప్పుకొచ్చారు.

## పాలమూరు గడ్డన రైతు పండగకు ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో భారీగా రైతుల తరలింపు

ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలతో తరలి వెళ్లిన నియోజకవర్గ రైతులు, పార్టీ శ్రేణులు షాద్ నగర్ నిజం నిజం చెపుతాం నవంబర్ 30 ఒక్క ఏడాదిలో 54 వేల కోట్ల రూపాయలతో రైతుల జీవితాల్లో పండగ తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, పాలమూరులో జరిగే రైతు పండుగ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్న చరిత్రను తిరగరాయడం ఖాయమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పాలమూరు రైతు పండుగ సందర్భంగా ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వాహనాలు వందలాదిగా శంకర్ ఆధ్వర్యంలో పాలమూరుకు తరలి వెళ్లారు. ఆటపాటలతో ఆనందాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు స్థానిక మార్కెట్ యార్డు నుండి తరలి వెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ..



ఒక ఏడాదిలో 54 వేల కోట్ల రూపాయలు వ్యవసాయం కోసం రైతుల సంక్షేమం కోసం కేటాయించామంటే రైతులు మాపై పెట్ట

## జూబ్లీహిల్స్ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా జీహెచ్ఎంసీ మేయర్



జూబ్లీహిల్స్ నవంబర్ 30 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో డిసెంబర్ 11న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ప్రకటించారు ఎస్పీఆర్ హిల్స్ గ్రౌడ్సలో జరగనున్న ఈ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు ఈవెంట్ వివరాలను చర్చించడానికి జరిగిన సమావేశంలో జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరం అధ్యక్షుడు బిషప్ డాక్టర్ కె విద్యా సాగర్ ఇతర పాస్టర్లు సంఘ నాయకులు సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ జూబ్లీహిల్స్‌లోని క్రైస్తవ సమాజాన్ని ఒకచోట చేర్చి గొప్ప సంతోషకరమైన వాగ్దానం చేసింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మాడ్గుల నవంబర్ 30 (నిజం చెపుతాం): మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార నరసింహ (నందు ) గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 3000 రూపాయలు పంపించగా,గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ 5000 రూపాయలు మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ గ్యార నరసింహ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గజ్జ సత్యం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గ్యార యాదయ్య, ఏర్పుల రామకృష్ణ ఫీల్డ్ అసిస్టెంట్, గ్యార లక్ష్మమ్మ, గ్యార మొగులమ్మ,



ఏర్పుల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ వాల్టర్ మెమోరియల్ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.



శేరిలింగంపల్లి, నవంబర్ 30 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ ఆనంద్ నగర్ కాలనీలో వాల్టర్ మెమోరియల్ స్కూల్ లో సైన్స్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ఈ కార్యక్రమంలో పిల్లలందరూ తమ యొక్క ప్రాజెక్టులతో ఎంతో సంతోషంగా పాల్గొన్నారు. వారి ప్రాజెక్టులు ఎంతో చక్కగా ఆహ్లాదకరంగా నిర్వహించారు సైన్స్ ఎగ్జిబిషన్ చూడడానికి పిల్లల యొక్క తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా పాల్గొని తమ పిల్లలు యొక్క మేధాశక్తిని చూపించిన వాల్టర్ మెమోరియల్ స్కూల్ యజమాన్యాని అలాగే టీచర్స్ కుమాయొక్క ధన్యవాదాలు ఇలాంటి కార్యక్రమాలు స్కూల్లలో జరిగించడం ఎంతోసంతోషంగా ఉంది దీని ద్వారా పిల్లల్లో చిన్నప్పటి నుంచే వారి యొక్క జ్ఞానాభివృద్ధి పెరుగుతుంది ఇలా చేయడం ద్వారా పెద్దయిన తర్వాత మా పిల్లలును అబ్దుల్ కలం లాగా తీర్చిదిద్దవచ్చుని పేరెంట్స్ సంతోషం చేశారు.

## రైతు పండుగకు తరలిన మాడ్గుల మండల రైతులు,నాయకులు



మాడ్గుల నవంబర్ 30 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల నుండి మండల పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ లోని భూత్పూర్ లో మూడు రోజుల నుండి జరుగుతున్న రైతు పండుగకు రైతులతో పాటు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్ళా రు.ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ సర్పంచ్ సూదిని సునీత కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ కట్ల యాదయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు, మాజీ ఎంపీపీ అన్నేపాక జంగయ్య,గౌని అరవింద్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, సుద్దపల్లి మాజీ సర్పంచ్ గ్యార నరసింహ,ఇర్విన్ సూదిని శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి అరుణకుమారి అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

# ఆర్ఎస్పీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ మంత్రులకు సవాల్ విసిరిన భూక్య జంపన్న

## - బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు.



ఏటూరునాగారం(ములుగు) నవంబర్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల బాట అనగానే కాంగ్రెస్ మంత్రులు ఆర్ఎస్పీ పై మతిస్థిమితం లేని మాటలు మాట్లాడం సరికాదుమీకు దమ్ముంటే ఆధారాలు చూపించండి అంతే గానీ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే మాత్రం ఊరుకునేదే లేదు అన్ని అన్నారు.కెసిఆర్ నాయకత్వం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు విద్యార్థులకు ఇలాంటి ఆహారం అందేదో పిల్లలను అడిగిన చెప్తారు అంతేగాని మీరు చేసిన తప్పులను తప్పించుకోవడానికి గురుకులాల్లో అద్భుతాలు సృటించిన ఆర్ఎస్పీ పై తప్పుడు విమర్శలు చేయడం సరికాదు అన్ని అన్నారు.ఈ కార్యకారమం లో గుండారపు రాజు , శ్రీను రెడ్డి , విక్రమ్ యాదవ్,అన్నారపు నాగార్జున,శ్రీకాంత్, బాదావత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాదర్ పేటలో పౌర హక్కుల దినోత్సవం



చెన్నారావుపేట్ రిపోర్టర్ నవంబర్ 30(నిజం రిపోర్టర్ ) చెన్నారావుపేట మండలం ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ పౌర హక్కుల పరిరక్షణ చట్టం 1955 అనుసరించి షెడ్యూల్ కులంలో మరియు షెడ్యూల్ తెగల పై జరుగుతున్న అంటరానితనం. అస్రుశ్యత నిర్మూలన మరియు అవగాహన కల్పించుటకు గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీ లో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. శనివారం మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో ఎస్సీ కాలనీలో విజిలెన్స్ మానిటరీ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్, ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో శ్రీవాణి, ఎస్సై రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం బాధ్యత పాటిస్తూ ప్రతి ఒక్కరికి చట్టాలపై వివక్షత ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న అత్యాచారాల నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్ రాజ్, డాక్టర్ భద్రయ్య, ఐ.సీ.పీ.ఎస్ సూపర్వైజర్ రాధా, జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు గడ్డం సుభద్ర, పంచాయతీ కార్యదర్శి నాసం వీరన్న, సిసి మాణిక్యం, ఆర్ఐ రషీద్, మండల మహిళా సంఘం సమైక్య అధ్యక్షురాలు హైమా, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, గ్రామ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగ' సంబరాలపై వీడియో కాన్ఫరెన్స్



తొర్రూరు నవంబర్ 30 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ జిల్లా లో జరిగిన 'రైతు పండుగ' సంబరాలను శనివారం మండలంలోని మాటేడు గో గ్రామంలో రైతులు వీక్షించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన డిజిటల్ తెరపై రైతు పండుగ సంబరాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల ప్రసంగాలను రైతులు వీక్షించారు.రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు,రైతుబంధు తరహాలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా రైతు భరోసా కు పట్టిష్ట విధానాలను రూపొందిస్తుందని ముఖ్యమంత్రి తెలపడంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 7,625 కోట్ల రైతు భరోసా, ధాన్యానికి రూ. 500 బోనస్, రూ.10,444 కోట్ల ఉచిత విద్యుత్, రూ.1433 కోట్ల రైతు బీమా, రూ.95 కోట్ల పంట నష్టపరిహారం, రూ. 10,547 కోట్ల ధాన్యం కొనుగోళ్ళతో రైతుల జీవితాల్లో పండుగ తెచ్చామని సీఎం తెలపడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ. భాస్కర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్,ఏఈఓలు భరత్ చంద్ర, వినయ్ వర్మ,మానస,ఆమని, ప్రవళిక,మడిపల్లి,మాటేడు,పత్తేపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి,మహేష్,ప్రభాకర్ రెడ్డి,రైతులు సెగ్యం సురేందర్,శ్రీధర్ రెడ్డి,వెంకటేశ్వర్లు,అశోక్, కె.యాకన్న, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం నాయకుల అక్రమ అరెస్ట్



మిడ్జిల్ మండల్ నవంబర్ 30(నిజం చెపుతాం)హామీలను అమలు చేయాలని అడిగితే అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని %దీజేవీ% జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి అన్నారు.పాలన గాలికి వదిలేసి ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలను అరెస్టులతో అక్రమ కేసులతోముందస్తు నిర్బంధనలు విధిస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కాలి సరియైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారుమీప్రభుత్వ విధానం, మీ అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన %దీజేవీ% యువ నాయకులు పోరాడుతూనేఉంటాంఅని వారు అన్నారు బండి భాస్కర్, రమేష్ గౌడ్, యాదయ్య, నవీన్, చంద్రశేఖర్,శ్రీకాంత్, రాము నరేష్ అజయ్ తదితరులు ఉన్నారు

# డుబులు ఇండ్లలో అనర్హులు తిష్ట వేశారు..

## - ఆలస్యంగా వెలుగులోకి
## - చేతులు మారిన లక్షలాది రూపాయలు
## - పంపకాలపై వెల్లువెత్తుతున్న విమర్శలు



నవంబర్ 30(నిజం న్యూస్)చర్ల మండలం,లక్ష్మి కాలనీ పంచాయతీ పరిధిలో గల డబుల్ ఇండ్లలో అనర్హులు తిష్ట వేశారు.ప్రభుత్వం పంపిణీ చెయ్యకుండానే పరిసరా గ్రామాల ప్రజలు డబుల్ ఇండ్లను ఆక్రమించుకున్నారు.ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది... కొందరు అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి డబుల్ ఇండ్లను అనర్హులకు కట్టబెట్టారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.ఇందులో బాగంగానే లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తోంది.ఈ విషయమై ప్రస్తుతం చర్ల మండలంలో తీవ్ర చర్చ జరుగుతోంది..పేదవాడి సొంతఇంటి కల సాకారం చేసేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ వ్యవహారం చర్ల మండలంలో అక్రమాలకు దారి తీసిందనే ఆరోపణలు ఉన్నాయి.కొందరు దళారులు తమ పలుకుబడిని ఉపయోగించి అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కట్టబెట్టారు. గ్రామ పంచాయతీల విభజన చేయకముందే లక్ష్మీ కాలనీలో ముందుగా 40 ఇళ్ళు నిర్మించి గ్రామసభ నిర్వహించి అర్హులైన పేదవారి వద్ద దరఖాస్తులు స్వీకరించి లాటరీ పద్ధతిలో ఇండ్లను పంపిణీ చేశారు. తరువాత 25 ఇళ్ళను నిర్మించిన తదనంతరం వాటిని పంపిణీ చేసేందుకు ఇప్పటివరకూ ఎలాంటి గ్రామసభ నిర్వహించలేదు.ఇదే అదనుగా భావించిన కొందరు దళారులు చక్రం తిప్పారు. మేజర్ గ్రామ పంచాయతీకి చెందని వారికి అనర్హులకి 25 ఇళ్ళను తమ తాతగారి ఆస్థిలా పంచేసారు.ముందుగా పంపిణీ చేసిన 40 ఇళ్ళకు కరెంటు మీటర్లు ఇంటి నెంబర్లపై ఉండగా దళారుల అండతో ఆక్రమించిన 25 ఇళ్లకు ఆక్రమించిన వారి పేరుతోనే ఉన్నాయని సమాచారం. ఈ అవినీతి బాగోతంలో మండల కేంద్రానికి చెందిన ఇద్దరు మాజీ ప్రజాప్రతినిధులు ప్రధాన పాత్ర పోషించారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.రెవెన్యూ అధికారితో కలసి ఇంటికి ఇంత అంటూ వసూలు చేసుకుని అర్హులకు అన్యాయం చేసారని తెలుస్తోంది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రభుత్వం ఆదేశాలతో అర్హులైన పేదవారిని గుర్తించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు.దీంతో చర్ల తహసిల్దార్ ఉమ్మడి గ్రామ పంచాయతీలో



నిర్మించిన డబుల్ ఇండ్ల పంపిణీలను లెక్కలు తేల్చే పనిలో పడ్డారు.ఇప్పటికైనా అర్హులను గుర్తించి అక్రమాల లెక్కలు తేల్చాలని మండల ప్రజలు కోరుతున్నారు...

**డబుల్ ఇండ్ల పంపిణీలో జరిగిన అవకతవకలను తక్షణమే తేల్చాలి, అనర్హులను ఖాళీ చెయించి అర్హులకు కేటాయించాలి.. లక్షలాది రూపాయల చేతులు మారాయనే ఆరోపణల్లో వాస్తవాలను తేల్చాలి,**



**అక్రమాల్లో కీలక పాత్ర పోషించిన అధికారులు, ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలి**

**- చిమలమర్రి మురళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి

రామగుండం నవంబర్ 30. (నిజం చెపుతాం) ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ ని సన్మానించి జ్ఞాపకాలు అందజేసిన సిపిఅధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు, విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ ఫరీద్ ని, శుక్రవారం రోజున రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన, పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) పాల్గొని, పదవీ విరమణ పొందిన ఎస్ఐని కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన షేక్ ఫరీద్ ఎస్ఐ 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి, కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 41 సంవత్సరముల,7 నెలలు విధులను నిర్వర్తించడం జరిగింది. 1987 సంవత్సరం లో ముఖ్యమంత్రి సౌర్య పతకం మరియు 2021 సంవత్సరం లో సేవా పతకం ను పొందారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.సుదీర్ఘ కాలం పాటు,పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు.తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఆర్ సుందర్, ఏ ఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం



అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం,పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 30,( నిజం న్యూస్).దళిత మాదిగలకు సంబంధించి బలవత్ ఈనం సర్వేనెంబర్ 253లోని భూమి విస్తీర్ణ 6 ఎకరాల 29 గుంటల భూమిలో తాము ఏర్పాటు చేసుకున్న ప్రహరీ గోడను ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా మానుకోట మున్సిపల్ కమిషనర్ రవీందర్ జెసిబి లతో నేలమట్టం చేసినందుకు కమిషనర్ పై చట్టపరమైన తగు చర్యలు తీసుకొని దళితులైన మాకు న్యాయం చేయాలని ఇనాం భూమి బాధితులు దాసరి రాములు, చెడిపాక శోభన్ బాబు, పుచ్చకాయల అనిల్, దాసరి శ్రీనివాస్, ఆరెంపుల రాములు, పెండ్యాల పద్మ, ధర్మాలపు ఎల్లయ్య డిమాండ్ చేశారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మున్సిపల్ నూతన కార్యాలయం సమీపంలో దళితులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాం నవాబుల హయంలో వారికి చేసిన సేవల గాను మాదిగలకు ఇనాం కింద ఆరు ఎకరాలు 29 గుంటల భూమిని 21 మంది మాదిగ కుటుంబాలకు సాగు నిమిత్తం భూమిని అందించారు. ఇట్టి సాగు కార్యక్రమంలో పలు పంటలు వేసి సాగు చేసుకుంటున్నాము. ఇటీవల కొంతమంది మా భూమి చుట్టూ ఉన్న భూములను కబ్జా చేస్తున్న గ్రామంలో తాము మా భూమి చుట్టూ సొంత డబ్బులతో ప్రహరీ గోడను ఏర్పాటు చేసుకున్నమన్నారు. మా సరిహద్దు భూములో మున్సిపల్ కార్యాలయం నిర్మించిన మేము ప్రభుత్వ కార్యాలయం కదా అని వదిలిపెట్టామన్నారు. ఇప్పుడు మా భూమిని కూడా కొంతమంది నాయకులు అన్యాక్రాంతంగా ఆక్రమించుకుందామని చూస్తున్న క్రమంలో ప్రహరీ గోడను ఏర్పాటు చేసుకున్నామన్నారు. టిఆర్ఎస్ నాయకులు అండదండలతో మున్సిపల్ కమిషనర్ మేము నిర్మించి ఉన్న ప్రహరీ గోడను కూల్చివేశారన్నారు. మున్సిపల్ కమిషనర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు న్యాయం చేయాలని తాము కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో. దాసరి వెంకటయ్య, పుచ్చకాయల సుధాకర్, పుచ్చకాయల బాలకృష్ణ, దాసరి వెంకటమ్మ, అనిత, హేమలత, ఎలేంద్ర, సుజాత, దాసరి గోపాల్, తదితరులు



పాల్గొన్నారు.

# ఘనంగా బయ్యారం సొసైటీ లో 'రైతే రాజు' పండుగ

## - రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..
## -మూల మధుకర్ రెడ్డి..

బయ్యారం :నవంబర్. 30.(నిజం చెపుతాం )మండల కేంద్రంలోని స్థానిక సహకార సంఘంలో రైతు విజయోత్సవ వేడుకలలో భాగంగా సంఘ రైతులకు స్వీట్లు తినిపించి రైతే రాజు పండుగను సొసైటీ చైర్మన్ మూలా మధుకర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు వ్యవసాయ రంగానికి 54,280 కోట్లు ఖర్చు చేసిందని ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఆ ఘనత దక్కిందని అన్నారు. రైతు రుణమాఫీకి 22,22,67 మంది రైతులకు రూ.18 వేల కోట్లు రూపాయలు ప్రభుత్వం వెచ్చించిందని, సన్న రకం వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తుందని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం మరియు వరదల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టానికి ఆర్థిక సాయం, రైతు బీమా కవరేజీ ప్రీమియం చెల్లింపులు, పచ్చి రొట్టె ఎరువు తయారికి సబ్సిడీ అందజేస్తుందని, మార్క్ ఫెడ్ ద్వారా ధాన్యం సేకరిస్తుందని, వ్యవసాయ సంబంధిత నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుందని,ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ,వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు నిర్మాణాలు చేపడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. బయ్యారం సహకార సంఘంలో 981 మంది రైతులకు దాదాపు రూ.2 కోట్లకు పైగా రుణమాఫీ వచ్చిందని, వచ్చిన రుణమాఫీలో తిరిగి పట్టా పాస్ పుస్తకాలు ఉన్న 596 మంది రైతులకు క్రాప్ లోన్లు మంజూరు చేసామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతే రాజు పండుగను రైతుల సమక్షంలో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు.అనంతరం రైతులు సమక్షంలో సంఘం డైరెక్టర్లు చైర్మన్ మూల మధుకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామరెడ్డి, చాగర్లమూడి భాస్కర్, చెరుకుపల్లి నాగమణి, కసనబోయిన శ్రీనివాస్,తెల్లం బిక్షం, బండారి మల్లయ్య, రైతులు,కొల్ల హరినాథ్ బాబు,రాసమల్ల నాగేశ్వరరావు,సంఘ సిబ్బంది



అనూష, సురేష్,సతీష్ వెంకటేష్, ముధాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# న్యాయాన్ని కాపాడడంలో లాయర్ల పాత్ర కీలకం

## - వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 30 (నిజం చెపుతాం)లా" కాలేజ్ ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి,న్యాయాన్ని న్యాయవ్యవస్థను కాపాడడంలో లాయర్ల పాత్ర కీలకంగా ఉంటుందని లాయర్లందరూ ప్రతినిత్యం న్యాయాన్ని కాపాడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో శనివారం నిర్వహించిన ఎస్డిఎం లా కాలేజ్ ప్రథమ వార్షికోత్సవం, ప్రెషర్స్ డే కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై మాట్లాడారు.ఎలాంటి హోదాలో ఉన్న వ్యక్తులను సైతం ప్రశ్నించే హక్కు కేవలం న్యాయవాదులకు మాత్రమే ఉంటుందని ఇలాంటి న్యాయవాద విద్యను అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థి న్యాయాన్ని కాపాడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.న్యాయవ్యవస్థ చాలా పటిష్టమైనదని సందర్భాలు వేరైనా కాలాతీతమైన న్యాయమే గెలుస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పరీక్షలలో ఉత్తమ ప్రథమ కనిపించిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆయన మెడళ్లను బహూకరించారు.అదేవిధంగా మొదటి సంవత్సరం విద్యాభ్యాసం కోసం కాలేజీలో చేరిన విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాస్కర్, కళాశాల ఎగ్జిక్యూటివ్ నెంబర్ అనంతరాజు, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,పట్టణ ప్రముఖ వైద్యుడు పగిడాల శ్రీనివాస్,పాల్కేపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల పండుగకు తల్పునూర్ గ్రామ కార్యకర్తలు



రేవల్లి మండల రిపోర్టర్ 30 (నిజం చెపుతాం) ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో జరుగుతున్న రైతుల పండుగకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపుమేరకు తల్పునూరు గ్రామం నుండి పెద్ద ఎత్తున గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. నరసింహ, కృష్ణయ్య, టీ. యాదయ్య, ఎం. శేఖర్ రెడ్డి, వి. మొగులాల్, జలీల్, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యా వ్యవస్థ

## - లక్ష్మణ్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 30 (నిజం చెపుతాం)రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యావ్యవస్థ.ఫుడ్ పాయిజన్స్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం.ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరివించాలి.ఘటనకు కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెబ్బేరు మండల పరిధిలోని విద్యాసంస్థలు బంద్ విజయవంతం.రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజాన్ కేసులు వెలుగుచూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ , ఆంజనేయులు మండిపడ్డారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బందులో భాగంగా పెబ్బేరు మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బందు చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో ఇప్పటికీ నలుగురు విద్యార్థులు మృతి చెందగా,920 మంది ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రి పాలైనరన్నారు.రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర వస్తువులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని,పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ,శేఖర్ సూరి అజయ్ శివ గణేష్ బాలు అంజి పాల్గొన్నారు

# నూకలమర్రి గ్రామంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

## - సీఎం రేవంత్ రెడ్డి,ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం



వేములవాడ నవంబర్ 30 (నిజం చెపుతాం) నూకలమర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శీనన్న చిత్రపటాలకు వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వకుళ భరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు అనంతరం గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు పాల్గొన్నారు.వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో 2 కోట్ల 33 లక్షల 72 వేల రూపాయలతో 33/11 %ఖు% సబ్ స్టేషన్ ను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు.సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్తులు,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలోకార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ మాజీ ఎంపిటిసి శంకరవ్వ రాములు. శాఖ అధ్యక్షుడు పాలకుర్తి పరశురాం వంగపెల్లి మల్లేశం, రోమాల ప్రవీణ్. రాజు సంజీవ్ ,సంపత్ , మల్లయ్య,శంకరయ్య రణధీర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందుతున్న ఏ ఎస్సై కి సన్మానం

## - అదనపు ఎస్పీ వీరారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 30 (నిజం చెపుతాం)పదవీ విరమణ పొందిన పోలీసుఅధికారి సేవలకు అభినందన.సమాజాభివృద్ధిలో పాలు పంచుకుంటూ పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలని సూచన కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షపోలీస్ శాఖలోఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మరియు వనపర్తి వివిధ పోలీస్టేషన్లలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఎస్సైగా 36 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందుతున్న వనపర్తి జిల్లా ఆత్మకూరు ఏఎస్సై, బీచుపల్లి ని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాసాయుధ దళాల అదనపు ఎస్పీ వీరారెడ్డి శాలువ,పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం,బాధ రెండూ ఉంటాయన్నారు.పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్సూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, ప్పలనాయుడు,ఆత్మకూరు ఎస్సై,




నరేందర్, సూపరింటెండెంట్లు,సయ్యద్ ఇంతియాజ్,రాజవర్ధన్,సినియర్ అసిస్టెంట్, వినోద్,ఎస్పీ సీసీ, మధు, పదవి విరమణ పొందుతున్న ఏ ఎస్సై, బీచుపల్లి, వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# రైతులకు ఏమిచ్చినవో ? రైతులకు చెప్పి తర్వాత పండగ చేసుకోవాలని డిమాండ్...

**- రైతులను మోసం చేసి కాంగ్రెస్ సర్కార్ చేస్తుంది రైతు పండగ అసలు రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడమే దండగ.**

**- రుణమాఫీ కానీ రైతులతో సెల్ఫీలు దిగి రేవంత్ సర్కార్ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నము.**

**- పాడి రైతులను పట్టించుకునే నాధుడే లేడు.**

కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 30 ( నిజం చెపుతాం ):- కాంగ్రెస్ సర్కారు రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తూ రైతులకు నయా పైసా న్యాయం చేయకుండా రైతు పండగ చేయడం హాస్యాస్పదంగా ఉందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ సర్కార్ రైతుల కోసం చేస్తుంది రైతు పండగ కాదని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే దండగాని మండిపడ్డారు. రైతు పండగ కోసం రైతులు ఎవ్వరూ రావడానికి ఇష్టపడట్లేదని తమను నమ్మించి నట్టేట ముంచిన రేవంత్ సర్కార్ పై దుమ్మెత్తి పోస్తున్నారని ఫైర్ అయ్యారు. కడ్తాల్ మండల కేంద్రంలో రుణమాఫీ కానీ రైతులతో సెల్ఫీలు దిగి రేవంత్ సర్కార్ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని తెలిపారు. రైతులకు రుణమాఫీ కాలేదని, రెండు పంటలు పండించిన ఇంతవరకు రైతుబంధు రాలేదని మండిపడ్డారు. దీనికి తోడు పాడి రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని తెలిపారు. అధికారంలోకి రావడం కోసం రేవంత్ రెడ్డి మాట్లాడినవన్నీ బ్రోకర్ మాటలేనని అధికారంలో వచ్చినంక కూడా అదే బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. పండగ రాకముందే పండగ చేసుకోవడం కాదని రైతులకు ఏమిచ్చినవో చెప్పి తర్వాత పండగ చేసుకోవాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో తాము దిగిన సెల్ఫీలను చూసి అయినా రేవంత్ సర్కార్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు. రైతు పండగ కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులు ఎవరు రావడానికి సుగుముఖంగా లేరని రైతు పండుగకు రావాలని ఏవోలు రైతులను బతిమిలాడుకుంటున్నారని తెలిపారు. అది కెసిఆర్ అధికారంలో ఉండంగా రైతులకు ఒక్క పిలుపు ఇస్తే లక్షలాది సంఖ్యలు వచ్చేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహా రెడ్డి,సులోచన,సాయిలు,భాగ్యమ్మ,జంగయ్య,గ్రామ కమిటీ అధ్యక్షుడు



రామకృష్ణ, నాయకులు మంగళపల్లి నరసింహ,అశోక్,మహేష్,రామచంద్రయ్య,రవి,శ్రీను,కుమార్,జంగయ్య ,హంజాద్,మోబిన్,చందు,శ్రీశైలం,జగన్,సక్రు,నరేష్,యాదయ్య,రాములు,శ్రీశైలం,రామచంద్రి,కృష్ణ,శ్రీకాంత్,అంజి,సుదర్శనమ్మ,ఎల్లయ్య,గౌరమ్మ ,మల్లయ్య,దేవుల ,పుల్లయ్య ,నాయకులు తదితరులు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సనాబియం భోజనం ఎక్కడ ? రేవంత్ ప్రభుత్వం విఫలం

**- మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది గేటుకు తాళం వేసారు ఎందుకు?**

**- సెక్రెటరీ అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించని సిబ్బంది.**

**-కల్వకుర్తి బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకులాల పోరుబాట కార్యక్రమం**

**- బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు / భారత జాగృతి నాయకుడు దారమోని గణేష్,**

**- ప్రజా పాలనలో గురుకుల పాఠశాలలు సందర్శించడానికి అనుమతుల నిరాకరించడం సిగ్గుచేటు - దారమోని గణేష్.**

**- ఇందిరమ్మ రాజ్యంలో గురుకులాల సమస్యలను గాలికి వదిలేశారు- సిద్ధమోని నరేష్ గౌడ్.**

కల్వకుర్తి ప్రతినిధి సిద్దిక్ నవంబర్ 30 ( నిజం చెపుతాం ):-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను సందర్శించడం కోసం వెళ్లిన బిఆర్ఎస్వి నాయకులను గేటు వద్దే ఆపి లోపలికి అనుమతి లేదంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది గేటుకు తాళం వేసి పై అధికారుల ఆదేశాలు ఉండాలని, సెక్రెటరీ అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించేది లేదంటూ వాద్వాదానికి దిగడంతో బిఆర్ఎస్వి నాయకులు దారమోని గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న గురుకుల పాఠశాలలో సరైన వసతులు కల్పించలేకపోవడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం చెందిందని. అదేవిధంగా వరుస గురుకుల పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవడం వాటి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం



విద్రోహమని రేవంత్ సర్కారుపై కల్వకుర్తి బిఆర్ఎస్వి నాయకులు మడ్డి పడ్డారు.ఇందిరమ్మ రాజ్యంలో అంటూనే విద్యార్థి నాయకులను కనీసం విద్యారంగ సమస్యలను విద్యార్థులని కలుసుకోవడానికి కూడా అనుమతించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గురుకులాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకునే కనీస హక్కు గుర్తింపు పొందిన విద్యార్థి సంఘాలకు లేదా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ బిఆర్ఎస్వి అధ్యక్షుడు సిద్దమోని నరేష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పర్వతాలు గౌడ్, కృష్ణ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలకపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**- విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం సరికాదు.**

**- విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా విద్యాకామిషన్ ఎక్కడ...?**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి సిద్దిక్ నవంబర్ 30 ( నిజం చెపుతాం ):ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్, ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థ పై సమీక్షా ఏది? గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనల పై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు(ఏఐఎస్ఎఫ్),( ఏఐవైఎఫ్ ) నవంబర్ 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలకపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు బంద్ చేయడం జరిగింది.తెలకపల్లి, గౌరెడ్డిపల్లి, ఆలూరు ప్రభుత్వ స్కూల్స్ బందు



తెలకపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనము చాలా దారుణంగా వడ్డిస్తున్నారు నాణ్యమైన బియ్యము లేకుండా తన ఇష్టానుసారంగా అన్న ముద్దిస్తున్నారు బియ్యం ఉన్నాయని విద్యార్థులు చెప్తున్నారు ఎన్నిసార్లు మేము విజ్ఞప్తి చేసుకున్న భోజనము అదేవిధంగా వడ్డిస్తున్నారు తమ ఇష్టం సారంగా భోజనం వడ్డిస్తూ రుచికరమైన వంటలు లేకుండా కల్తి తోటి కూరగాయలు వడ్డిస్తున్నారు వారానికి పెట్టే గుడ్డులో కూడా ఖరాబైన గుడ్లు ఇస్తున్నారు ఇక్కడ ఉన్న ఫుడ్ ఇంచార్జ్ గోవిందు విచారణ చేస్తే తమ ఇష్టానుసారంగా సమాధానం ఇవ్వడం జరుగుతుంది ప్రభుత్వము మాకు నాణ్యమైన



బియ్యము అందిస్తలేదు వాళ్ళు నాయనమైన బియ్యము అందిస్తే మేము తక్షణమే మంచి భోజనము పెడతాము అని సమాధానం చెప్పడం జరుగుతుంది. పిల్లలేమో ఏడుచుకుంటూ అన్నం తినలేకపోతూ వడ్డించిన అన్నాన్ని కింద పడేస్తున్నారు దీనిపై ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి పిల్లలకు నాణ్యమైన బోధన అందించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య యువజన సమైక్య కోరుతున్నాం, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లవి, శ్రీకాంత్, లక్ష్మి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమం...

## - శ్రీమతి పుష్పవతి ఉద్యోగ విరమణ.

కల్వకుర్తి ప్రతినిధి సిద్దిక్ నవంబర్ 30 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి మండలం పరిధిలోని పంజుగుల ప్రభుత్వ పాఠశాల(యూపిఎస్ పాఠశాల)లో 13 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా పనిచేసే నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న శ్రీమతి పుష్పవతి యాదగిరి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించడం జరిగింది.13 సంవత్సరాలుగా పుష్పవతి ఉపాధ్యాయురాలుగా పాఠశాలవిద్యార్థులకు మెరుగైన విద్య కోసం వారు చేసిన కృషిని గ్రామ పెద్దలు, విద్యార్థులు కొనియాడారు.పుష్పవతి మేడం పాఠశాల నుంచి వెళ్ళిపోతున్న సందర్భంగా విద్యార్థులు ఒక్కసారిగా పుష్పవతి మేడం ని హత్తుకొని బోరున విలపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్ , బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ , పాఠశాల ఉపాధ్యాయులు రామేశ్వరయ్య ,శివకుమార్, ఆంజనేయులు , ఉమాదేవి , వైదూర్య , మురళి, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పీఎం సూర్య గార్ ముఫ్త్ బిజిలి త్రీ కిలో వాట్ సోలార్ ప్లాంట్ ప్రారంభం



వరంగల్ ప్రతినిధి నవంబర్ 30 నిజం చెపుతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17 డివిజన్ పరిధి గాడెపెల్లి గ్రామానికి చెందిన బత్తిని కుమారస్వామి అరుణ ఇంటి వద్ద త్రీ కిలో వాటి సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిషిక ఎనర్జీ సిస్టమ్స్ ఎండి వడ్లకొండ రమేష్ మరియు హెచ్ఆర్ జోత్స్నా మరియు ప్రత్యేక అతిధి వరంగల్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్స్ బత్తిని ప్రశాంత్ గౌడ్ గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## తొర్రూర్ డివిజన్ లో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**- విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం సరికాదు**

**- బందు మహేందర్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మాట్లాడుతూ**



తొర్రూరు నవంబర్ 30 (నిజం చెపుతాం)విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా ఏది? గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తోఅస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు(ఏఐఎస్ఎఫ్) (పి డి ఎస్ యు) నవంబర్ 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు తొర్రూర్ పట్టణ కేంద్రం లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు బంద్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కె.సంతోష్ కుమార్ మండల నాయకులు పి డి ఎస్ యు మండల అధ్యక్షులు.%చీ%.రామ్ చరణ్, నాయకులు సుమేర్ శివ శంకర్ ఏఐఎస్ఎఫ్ నరేష్ నాయకులు రాహుల్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## 8 రూపాయలతో నాణ్యమైన భోజనం ఎలా పెట్టాలి.అంటున్న.. మహిళా సంఘాలు..

**- పరిశీలించిన బహుజన్ సమాజ్ పార్టీ**



నరసింహుల పేట నవంబర్30(నిజం న్యూస్) రిపోర్టర్నర్సింహులపేట: మోడల్ స్కూల్ మధ్యాహ్నం భోజనం నాణ్యత ప్రమాణాలు భోజనం చేసిన బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఇంఛార్జి ఎల్.విజయ్ కాంత్ ఆధ్వర్యంలో భోజనం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్కార్ ఖైదీలకు నాణ్యమైన భోజనం పెడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.అదేవిధంగా ఓక్కో విద్యార్థికి 8 రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తుంది... దానిని 300 రూపాయలు ఇచ్చి పేద బిడ్డలయిన ఎస్సీ ఎస్టీ బీసీ మతమైనార్టీ అగ్రకులాల పేదల పిల్లలకు వంటగది,గ్యాస్ సిలిండర్ల, పోయ్యి మహిళా సంఘాలు కూలీ గిట్టుబాటు ధర లేదు... బయట కూలీ పోతే ?300 వస్తుంది.. మా పేద పిల్లలకు ఆత్మగౌరవం తో మహిళా సంఘాలుగా వండిపెడుతున్నమని..5-6 నెలలు గా బిల్లులు రాకపోవడంతో వడ్డీలకు తెచ్చి బోజనాలు పెడుతున్నాం అని వాపోయారు... అలాగే తుట్టె పట్టిన బియ్యం ప్రభుత్వం పంపిస్తే మాతప్పు ఎలా అవుతుంది భాధపడ్డారు కావున వెంటనే ప్రభుత్వం నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రీను జిల్లా ప్రధాన కార్యదర్శి, భాషిపంగు మహేందర్ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు... మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు..

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అడక్యసి రద్దు చేయాలని డిమాండ్.

**- ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంఘం జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పార్నంది రామయ్య.**

**- సిరోలు ఎంఈఓ లచ్చి రామ్ నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30,( నిజం న్యూస్)జిల్లాలోని స్థానిక మోడల్ స్కూల్ మహబూబాబాద్ నందు శనివారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అడక్యసి రద్దు చేయాలని డిమాండ్ తో, తెలంగాణ వ్యాప్తంగా 30 వేల మంది ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా, కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసి న సంఘం జాతియ కమిటీ ఉపాధ్యక్షులు పార్నది రామయ్య మాట్లాడుతూ, 2023,2024 ల లో జరిగిన ప్రమోషన్స్ యందు, పి జి హెచ్ ఎం, స్కూల్ అసిస్టెంట్స్, పి ఎస్ హెచ్ ఎం, పి ఈ డి, ల యందు, అడక్యసి వలన రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి పోస్టులు ఎస్సీ ఎస్టీలు నష్ట పోయినారని ఆందోళన వ్యక్తం చేసినారు. ఆడక్యసి రద్దు చేయలానే డిమాండ్ తో, కరపత్రాన్నిఆవిష్కరిస్తున్నామని, 30,000 సంతకాల సేకరణ ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్, గెజిటెడ్ హెడ్మాస్టర్ స్, లచ్చి రామ్ నాయక్, బాలజీ, కొట్య నాయక్, సిరి నాయక్, లక్ష్మమా, శంకర్ నాయక్,రామ్ దాస్ నాయక్, మరి సెక్టోరియల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.చాగంటి ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్సీ ఎస్టీఉపాధ్యాయ సంఘం తదితర సంఘాలు పాల్గొన్నా యి.

## వసతి గృహాలలో విద్య, వైద్యం, శానిటేషన్,లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు విజయంతం చేయాలి.**

**- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ వేగంగా స్పష్టంగా నమోదు చేయాలి.**

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలి.**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30,( నిజం న్యూస్)హబూబాబాద్ జిల్లాలోనికలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో శనివారం ఉదయం అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీర బ్రహ్మచారి, లతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశంనిర్వహించారు,జిల్లాలో ఉన్న అన్ని విభాగాల (1221) పాఠశాలలు, (127) వసతి గృహాలు, మొత్తం (1348) ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలలో పిల్లలకు అందిస్తున్న ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఫుడ్ కమిటీ ద్వారా తనిఖీలు చేసి నివేదికల సమర్పించాలని, ప్రత్యేక అధికారులు సంబంధిత ఆర్సివోలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రిన్సిపాల్స్ ప్రతినిత్యం మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, అందించాలని, నాణ్యమైన సరుకులను అందించాలని, నిల్వచేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలన్నారు, వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు,రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రజావిజయోత్సవాలు-24, జిల్లాలో ఇప్పటికే రాష్ట్రస్థాయి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని సాంస్కృతిక సారధులచేత మూడు బృందాలుగా విభజించి ప్రభుత్వం సూచనల ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం నిర్వహించడం జరుగుతుంది అన్నారు,డిసెంబర్ 1 నుండి 9 వరకుప్రత్యేకకార్యక్రమాలురాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుటకు తెలిపినందున, జిల్లాలో1 తేదీ నుండి 9వ తేదీ వరకు విద్యాశాఖ, వైద్య ఆరోగ్య స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్, టీజీ ఎఫ్డిఎఫ్, పిఆర్ అండ్ రూరల్ డెవలప్మెంట్, విద్యుత్, హోమ్, పరిశ్రమలు, తదితర శాఖలపై రోజువారి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు,జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలుజరుగుతున్నాయని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రైతులకు త్వరగా డబ్బులు



జమఅయ్యేవిధంగాఅధికారులు చర్యలుతీసుకోవాలన్నారు,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ స్పష్టంగా వేగంగా చేయాలని సూచించారు, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు వసతి గృహాలు, పాఠశాలలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై తనిఖీలు నిర్వహిస్తూ నవేదికలుసమర్పించాలన్నారుఈ సమీక్షా సమావేశంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ నరేష్, డిహెచ్ఓ మరియన్న, ఈఈ భీమ్లా నాయక్,డిపిఓ హరిప్రసాద్, డీఈవో రవీందర్ రెడ్డి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డి ఏం సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చెప్పిన డోంట్ కేర్....

**- కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ నుండిఆదేశాలు పంపించినా లెక్కలేదు.**

**- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "ప్రతిష్టాత్మకం"గా ప్రారంభించిన "ప్రజా సమస్యలపై ప్రజావాణి" నుండి ఆదేశాలు వచ్చినా భయం లేదు.**

**- మహబూబాబాద్ జిల్లాలో మున్సిపల్ కమిషనర్ రూటే సపరేటు.**

**- మహమ్మద్ అహ్మద్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర - ఆర్గనైజింగ్ సెక్రెటరీ, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 30,( నిజం న్యూస్)ప్రతిపనికోరేటు.మహబూబాబాద్.పట్టణంలోనిచెరువుల్లో,ప్రభుత్వ భూములలో "అక్రమంగా నిర్మాణాలు" జరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే.కొన్ని నిర్మాణాలకు తప్పుడు కాగితాలతో మునిసిపల్ శాఖలో అనుమతులు తీసుకొని నిర్మించుకోవడం ఒక ఎత్తు అయితే, మరో రకంగాఇతరుల భూములు ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకోవడం మరోరకమైన మోసం.దీనికి రాజకీయ నాయకుల అండదండలతో పాటు, మున్సిపల్ శాఖలోని కమిషనర్ అండదండలు పుష్కలంగా ఉంటాయి.దీనికి ఉదాహరణగా దాదాపు 8 నెలలుగా మహబూబాబాద్ కు చెందిన "మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు అహ్మద్ ఖాన్"కు సంబంధించిన గుమ్ముడూర్ ఏరియాలోని 287సర్వేనంబర్ భూమిలో కేసముద్రం మండలానికి చెందిన బీ.ఆర్.ఎస్.పార్టీ నాయకుడు ఒకడు ఉద్యమకారుడి స్థలాన్ని ఆక్రమించుకొని ఇల్లు నిర్మిస్తుంటే ఈవిషయమై దాదాపు 8 నెలలుగా మునిసిపల్ కమిషనర్ కి మూడుసార్లు ఫిర్యాదు చేసినా ,అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసినా ,కలెక్టర్ కి ఫిర్యాదు చేసినా , స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ కి ఫిర్యాదు చేసినా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా "పాలనలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉండకూడదని అట్టహాసంగా ప్రారంభించిన ప్రగతి భవన్ లోని ప్రజావాణి"లో ఫిర్యాదు చేసుకున్న ఇంతవరకు బాధితుడికి మునిసిపల్ కమిషనర్ ఎలాంటి న్యాయం చేయలేదు.ఆ 2 8 7 స ర్వే నం బ ర్ స్థలంప్రభుత్వభూమి.తనకువారసత్వంగా వచ్చిన భూమి ని ఆక్రమించుకొని, కనీసం మునిసిపల్ శాఖ అనుమతి లేకుండా ఇల్లు నిర్మిస్తూ ఉంటే అతని నివారించకుండా, "ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించే రూల్లేనప్పటికీ"అతన్ని ఇల్లు నిర్మించుకోవడానికి మునిసిపల్ "కమిషనర్ తమశాఖ వైపు నుండి "సంపూర్ణమైన సహాయం" అందించారు. అతను ఇల్లు నిర్మిమించుకోవడానికి పర్మిషన్ తీసుకుంటే మున్సిపల్ శాఖకు ఆదాయం రాదా? ప్రభుత్వ భూములలో ఇల్లునిర్మిస్తుంటేఅడ్డుకోవాల్సిన అధికారం మున్సిపల్ కమిషనర్ కు లేదా? గత ప్రభుత్వం లోని నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలను ఇబ్బందులకు గురిచేసినారని ప్రజలంతా "తమకు అండగా ఉంటారని మురళి నాయక్ ని ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ఆయన పాలనలో కూడా ప్రజలకు న్యాయం జరగడం లేదు."బాధితుడు స్వయంగా ఎమ్మెల్యే ని కలిసి తన పరిస్థితి వివరించినా ఆయన కూడా "ఎలాంటిచర్యలు"తీసుకోలేదు.అలాగే ఉద్యమకారుడు మున్సిపల్ కమిషనర్ కు తేదీ 21-03-2024 నాడు ఫిర్యాదు చేయడం జరిగింది. మరోసారి తేదీ 25-04-2024నాడు ఫిర్యాదు చేయడం జరిగినది. ఇదే రోజు అడిషనల్ కలెక్టర్ కి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది.మరోసారితేదీ16-05-2024నాడు,22-05-2024నాడు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగినది.ఆ తర్వాత కలెక్టర్ ఆదేశాలను సైతం కమిషనర్ ఖాతరు చేయకుంటే, ప్రగతి భవన్ లోనిప్రజావాణికార్యక్రమంలోతేదీ:-11-06-2024 ఫిర్యాదు చేయడం జరిగింది. అక్కడి నుండి విచారణకు ఆదేశాలు



వచ్చినా ,కమిషనర్ గారు లెక్క చేయలేదు. మరోసారి తేదీ 04-07-2024 నాడు గ్రీవెన్స్ సెల్లోకలెక్టర్కిమరోసారిఫిర్యాదు చేసినా ,ఆ ఇంటి నిర్మాణాన్ని ఆపక, ఆ ఇల్లు పూర్తికావడానికి తన వంతు సహకారాన్ని కమిషనర్ అందించారు. ఒకే విషయమై "ఏడు సార్లు" ఫిర్యాదు చేసినా ఏ ఒక్కరుపట్టించుకోకపోవడం శోచనీయం.జిల్లాకు సుప్రీం అయిన కలెక్టర్ ఆదేశాలను పదేపదే కమిషనర్ బేఖాతాలు చేయడం ,అలాగే "ప్రజాభవన్" నుండి విచారణకై ఆదేశాలు వచ్చినప్పటికీ కమిషనర్ భయపడలేదు.ఈ కమిషనర్ ఉద్యోగరీత్యామహబూబాబాద్ కురావడంఇదినాలుగోసారి.మహబూబాబాద్ "బంగారు బాతు గుడ్డు"అని పదేపదే ఇక్కడికి వస్తున్నారా? తరచూ ఎవరి "పైరవీ"తో ఇక్కడికి వస్తున్నారో మహబూబాబాద్ ప్రజలకు అంతు పట్టడం లేదు.మహబూబాబాద్ లో "పారిశుద్ధ్యత" లోపించింది. పట్టణంలోకి మళ్లీ పందులువస్తున్నాయి. కాలువలు శుభ్రపరచడం లేదు. విపరీతమైన దోమల బెడద. ఈ విషయమై మున్సిపల్ శాఖ నుండి ఎలాంటి కార్యక్రమాలు లేవు.ఇప్పటికీ ఏదో ఒకచోట చెరువుల్లో ప్రభుత్వ భూముల్లో"మునిసిపల్ పర్మిషన్" లేకుండా నిర్మాణాలు కనిపిస్తూనే ఉంటాయి. మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నట్టు? తెలంగాణ ఉద్యమంలో "సర్వం కోల్పోయిన ఒక ఉద్యమకారుడికి న్యాయం చేసే విషయంలో కూడా కమిషనర్ "ప్రలోభాలకు" లొంగడం ఎంతవరకు న్యాయం? మహబూబాబాద్ లోని "ఇతర రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ "కమిషనర్ ఆగడాలు" చూసి చూడనట్టు ఊరుకోవడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికైనా" తెలంగాణ ఉద్యమంలో సర్వం కోల్పోయిన" ఉద్యమకారుడికి "సంపూర్ణన్యాయం చేయాల్సిన బాధ్యత" మహబూబాబాద్ లోనిప్రజాప్రతినిధులు,కమిషనర్ , మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, అడిషనల్ కలెక్టర్ , కలెక్టర్ పై ఉంది.ముఖ్యంగా ఎన్నో ఆశలతో ఉద్యమకారులందరూ కలిసిగెలిపించిన ఎమ్మెల్యే పై ఉంది అని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు అహ్మద్ పాషా అన్నారు.

## నూతన సివిల్ కానిస్టేబుల్ లకు నియామక ఉత్తర్వులు అందజేత

రామగుండం నవంబర్ 30. (నిజం చెపుతాం)పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని, వృత్తిపరమైన జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని బాధతో పోలీసు స్టేషన్కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి సూచించారు.రామగుండము పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ%ొ%. రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 392 మంది ఇందులో.. 236 మంది సివిల్ కానిస్టేబుళ్లు, అందులో 83 మంది సివిల్ మహిళా కానిస్టేబుళు ,,156 మంది ఆర్మడ్ కానిస్టేబుళ్లు, అందులో 37 మంది ఆర్మడ్ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని, ఈ రోజు కమీషనరేట్ కు రావడం జరిగిందని, ఈ రోజు నుండి కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు బాధతో పోలీసు స్టేషన్కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్కు ప్రాధాన్యమివ్వాలన్నారు.పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి, సేవలు అందించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు.పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలుంది స్త వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని,చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ ,నిబద్దత తో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎ ఆర్ ఏసీపీ సుందర్ రావు, ఎఓ అశోక్ కుమార్, ఆర్ఐ లు దామోదర్,మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సూపరింటెండెంట్ల ఇంద్ర సేనా రెడ్డి, మనోజ్ కుమార్,సంధ్య, ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఎస్ ఐ లు పాల్గొన్నారు.







## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్జీవో ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే.

ఏటూరునాగారం (వెంకటాపురం) నవంబర్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వెంకటాపురం మండలంలోని బర్లగూడెంగ్రామపంచాయతీలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి మల్రె లక్ష్మా రెడ్డి కాలేజ్ నుండి బీటెక్ విద్యార్థులు ఒక సర్వీస్ టూ మాన్ కైండ్ ఎన్జీవో స్థాపించి మారుమూల గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు చేసి అందులో భాగంగా వెంకటాపురం మండలంలోని బర్లగూడెం గ్రామపంచాయతీ లో ఇంటింటి సర్వే చేయడం జరిగింది.అందులో భాగంగా ప్రభుత్వ పథకాలు మరియు విద్య విద్యుత్ సరఫరా మంచినీటి విష జరాలు అంటువ్యాధులు రవాణా సౌకర్యాలు పట్ల ఒక సర్వే నిర్వహించి దానికి సంబంధించి డేటా ఆధారంతో ఎన్జీవోల సహకారంతో తన వంతు కృషి చేస్తామని అలాగే ఈ డేటా సంబంధిత ప్రభుత్వానికి అందజేసే గ్రామ అభివృద్ధికి తోడ్పడటం ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్



అమ్మ ఫౌండేషన్ నుండి కుర్సం కుమార్ పంచాయతీ సెక్రెటరీ తాటి



మౌనిక మాజీ సర్పంచ్ నరసింహా మూర్తి మరియు సర్వీస్ టు మాన్ కైండ్ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, సేవాపురస్కార్ అవార్డు గ్రహీత వొడ్యాల వేణు జన్మదిన వేడుకలు

### -మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్




వేములవాడ నవంబర్ 30(నిజం చెపుతాం)సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టుల సంక్షేమ సంఘం వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, సేవాపురస్కార్ అవార్డు గ్రహీత వొడ్యాల వేణు జన్మదిన వేడుకలు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా జరిగే నిత్యాన్నదాన కార్యక్రమానికి ముందు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి అన్నార్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు కేకు పంపిణీ చేయడం జరిగిందని, ఎంతో మంది దాతల ద్వారా పేదల, అన్నార్తుల అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందేలా కృషి చేస్తున్నారని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, ప్రతాప నటరాజు, చల్లా సత్తయ్య, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, దురిశేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స చేయించుకునే ఆర్థిక స్తోమత లేక మరణించిన రాపర్తి రవి



వేములవాడ నవంబర్ 30 (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలం, రుద్రవరం గ్రామానికి చెందిన రాపర్తి రవి (మేర కులం) అనారోగ్యం కారణంగా తన ప్రాణాలు కోల్పోయాడు. కుట్టు మిషన్లు రిపేర్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న రవి, కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ఆర్థిక ఇబ్బందుల మధ్య శనివారం చనిపోయాడు.చికిత్స పొందేందుకు సరిపడా డబ్బులు లేక, పరిస్థితి మరింత దిగజారింది. చివరకు రవి అనారోగ్యం తాళలేక శనివారం మరణించాడు. ఆయన అంత్యక్రియలకు కూడా కుటుంబానికి డబ్బులు లేకపోవడంతో, గ్రామస్థులు చందాలు సమీకరించి అంత్యక్రియలు నిర్వహించారు.రవి మరణంతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. ఆయన భార్య, కుమారుడు ఈ సంఘటనతో జీవితంలో ఉన్నతమైన ఆర్థిక, మానసిక పరిస్థితుల కోసం ఎదురుచూస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు అది శ్రీనివాస్ స్పందించి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వ పరంగా, సామాజికంగా కూడా సహాయం అందించాలని గ్రామస్తుల అభ్యర్థన.

## కతర్ లో పెద్దూరు వాసి కి అవార్డ్




రాజన్న సిరిసిల్ల,నవంబర్ 30, (నిజం చెబుతాం) బిజీ బిజీ కాలంలో తన పని కాకుండా ఇతరుల గురించి ఆలోచించె వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు అందులో ఒకరు మన పెద్దూరు వాసి తల్లపెల్లి ఎల్లయ్య గౌడ్ కతర్ లో దేశంలో ఇండియన్ ఎంబాసి ఆధ్వర్యంలో నడిచే %×జదీఖీ% అనే సంస్థా వలస కార్మికులకు సమాజ సేవ చేస్తున్న వారిని ప్రతిష్టాత్మకంగా గుర్తించి అవార్డులు ఇవ్వడం జరిగింది అందులో తెలంగాణ రాష్టం తరపున గత 15 సంవత్సరాల నుంచి కతర్ లో సేవ చేస్తున్న శ్రీ తల్లపెల్లి ఎల్లయ్య ని గుర్తించి ఐసీబీఫ్ డే కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన భారత రాయబారి శ్రీ విపుల్ గారి చేతుల మీదుగా అవార్డ్ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రవాసిలు మరియు ఇతర రాష్ట్రాల ప్రవాసిలు దాదాపు 2000 మంది హాజరయ్యారు.

## అక్రమ అరెస్టులు, అడ్డంకుల మధ్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

### - ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
### - ప్రజా పాలన అంటే విద్యార్థులు బలి కావడమేనా
### - విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
### - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద అనిల్, మల్లారపు ప్రశాంత్




రాజన్న సిరిసిల్ల నవంబర్ 30 (నిజం చెపుతాం)భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం రోజున రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ బంద్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అక్రమ అరెస్టుల అడ్డంకుల మధ్య బందు విజయవంతం అయ్యిందని తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద అనిల్ మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని ఫుడ్ పాయిజన్ ద్వారా ఇప్పటికే చాలామంది విద్యార్థులు అస్వస్థకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని కొమురం భీం జిల్లాలో విద్యార్థి చనిపోయిన సంఘటన కూడా ఉందని అన్నారు ఇవన్నీ సంఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మలకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ప్రజాపాలన అంటే విద్యార్థులు పిట్టలు రాలినట్లు రాలిపోవడమేనా అని మండిపడ్డారు ఫుడ్ పాయిజన్ రాష్ట్రవ్యాప్త ఘటనలను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ మరియు ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో బందు నిర్వహిస్తున్నటువంటి ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమ అరెస్టు చేసి పాఠశాలలు బంద్ నిర్వహించకుండా అడ్డంకులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద అనిల్ మల్లారపు ప్రశాంత్ లతోపాటు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ లను అక్రమ అరెస్టులు చేశారని అన్నారు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని భవిష్యత్తులో ఏ ఒక్క ప్రభుత్వ విద్యా సంస్థలు జరగకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని తనిఖీలు నిర్వహించాలని పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే విడుదల చేయాలని విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని విద్య రంగ సమస్యల పరిష్కరించాలని లేనియెడల ఎన్ని అడ్డంకులు అరెస్టులు చేసిన ప్రభుత్వానికి విద్యార్థులను కలుపుకొని తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిత్య, జస్వంత్, అమర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాచలం నవంబర్ 30 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ధరణి పెండింగ్ దరఖాస్తుల నుపరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు.జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, పీఎం కూసుమ్ పథకం,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అధినం కలెక్టర్ విద్యా చందన తో కలసి ఆర్డీవోలు, తాసిల్దారు లు, జిల్లా అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్ల తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధరణి మాడుల్స్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలి అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్ని మండల తహసీల్దార్ల ను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించుకొని పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.అదేవిధంగా పెండింగ్ దరఖాస్తులు ఏ కారణములు చేత పరిష్కరింపబడలేదో తగిన లిఖితపూర్వక సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు కంప్యూటర్లు, అదనపు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించు కొని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసుకొని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక యాప్ ద్వారా పరిశీలన చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లాలు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించాల్సిందిగా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ కు సూచించారు.పీఎం కుసుమ్ (ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్) పథకం కింద మహిళా సమాఖ్య ద్వారా 1 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్ కు ఐదు కిలోమీటర్ల పరిధిలో అనువైన ప్రభుత్వ స్థలమును విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు స్థలం గుర్తింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి..

### - ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గ వీటి సరళ
### - ఐద్వా ఆధ్వర్యంలో మహిళలకు పిక్నిక్ క్లాస్

భద్రాచలం నవంబర్ 30 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మహిళలు కుటుంబ పోషణ తో పాటు ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతిక క్రీడా రంగాలలో కూడా రాణించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గ వీటి సరళ కోరారు.శనివారం ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏటాపాక రాజు, తోటలో నిర్వహించిన మహిళా పిక్నిక్ క్లాస్ కి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిక్షణం తీరిక లేకుండా కుటుంబం కోసం పాకలాడుతున్న మహిళలకు ఎంతో కొంత ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మహిళలకు ప్రత్యేక సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలతో పాటు పిక్నిక్ వంటికార్యక్రమాలు,నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు.దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాక మహిళ పనికి గుర్తింపు దక్కకపోగా అణిచివేసే ధోరణి పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మతోన్మాద విధానాలతో మహిళలను వంటింటికే పరిమితం చేయాలని చూస్తున్నారని ఎన్డీఏ విధానాలకు వ్యతిరేకంగా ఐద్వా సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. వనభోజనాలంటే కుల భోజనాలు కాకుండా కుల మతాలకు అతీతంగా మహిళలందరూ స్వచ్ఛందంగా ఈ పిక్నిక్ క్లాసులో పాల్గొనటం అభినందనీయమని భవిష్యత్తులో ఇదే ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం మహిళలకు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు పిక్నిక్ క్లాసులో పాల్గొన్న మహిళలు తమ శ్రమను మర్చిపోయి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపామని ఐద్వా కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం .జ్యోతి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి ,పట్టణ అధ్యక్షురాలు సున్నం గంగా ,సీనియర్ సభ్యులు



నాదెండ్ల లీలావతి,సక్కుబాయి,జీవన జ్యోతి,ఏజే గౌతమి ,మచ్చా రమాదేవి,ఎం.సుబ్బలక్ష్మి,రాధా ,జి నాగలక్ష్మి,డి,నాగలక్ష్మి ,కనక ,పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి పై తప్పుడు విమర్శలు చేస్తున్న హెచ్ఎంఎస్ విధానాలు ఖడించండి

### - డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్

ఇల్లందు నవంబర్ 30 (నిజం న్యూస్)ఎఐటియుసి పై హెచ్ఎంఎస్ యునియన్ రియాజ్ అహ్మద్ చేస్తున్న తప్పుడు విమర్శలను మానుకోవాలని లేకున్నా కార్మికులు తగిన బుద్ధి చెబుతారని కార్మికులు హెచ్ఎంఎస్ విధానాలను ఖండించాలని డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ తమ ప్రకటనలో పేర్కొన్నారు పది సంవత్సరాలుగా కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న వాటిని పరిష్కరించడం కోసం గుర్తింపు సంఘంగా ఇటీవల 28-11-2024 న డైరెక్టర్ల స్థాయిలో నిర్మాణాతక సమావేశం నిర్వహించారు ఎఐటియుసి గా కార్మికుల సమస్యలు ఎకాభిప్రాయం కుదిరింది ప్రధాన అంశాలపై శాశ్వత ఒప్పందం జరిగింది అని వీటిని జీర్ణించుకోలేక రియాజ్ అహ్మద్ తప్పుడు వాఖ్యలు చెస్తున్నాడని పది సంవత్సరాల నుంచి ఒక్క సమావేశం జరగని రోజుల్లో నోరుమూసుకొని కూర్చొని నేడు నీతులు వల్లిస్తున్నాడు సొంత కార్యకర్తలను కాపాడుకోలేని వాడు ఎఐటియుసి ఒప్పందాలపై తప్పుడు విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్లు వుంది అని వారు అన్నారు ఎఐటియుసి ఆద్వర్యంలో జరిగిన నిర్మాణాత సమావేశంలో మైనింగ్ స్టాఫ్ సూపర్ వైజర్స్ కు టేన్నికల్ సూపరవైజర్స్ కు సూటబుల్ జాబ్ అగ్రిమెంట్ మరియు సుమారు 80 మంది జేఎంటిలు సర్విస్ నుండి టర్మినేషన్ అయిన వారికి తిరిగి జేఎంటిలు గా ఉద్యోగం చేర్చుకొవాలని అగ్రిమెంట్ చేయడం జరిగింది ఇలాంటి మహత్తర అగ్రిమెంట్ ను చేస్తే అగ్రిమెంట్ లను కించపరిచే విధంగా రియాజ్ అహ్మద్ వ్యవహరించడం దుర్మార్గం అని దుయ్యబట్టారు 80 మంది జేఎంటిలు ఉద్యోగాలు కోల్పోయి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలను గ్రహించిన ఎఐటియుసి నేడు తిరిగి వారికి ఉద్యోగాలు ఇప్పించి వారి కుటుంబాలలో వెలుగులు నింపింది అని వారు అన్నారు పది సంవత్సరాల నుండి నిర్మాణాతక సమావేశాలు లేకపోవడంతో అనేక సమస్యలు మరుగున పడ్డాయని వాటిని అన్నింటినీ ఎఐటియుసి గా యాజమాన్యంతొ జరిగే కార్పొరేట్ నిర్మాణాత సమావేశంలో సాధించడానికి సిద్దంగా ఉన్నామని వారు అన్నారు ఇంకా కొన్ని అంశాలపై డిసెంబర్ నెలలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారితో జరిగే సమావేశంలో అగ్రిమెంట్ లను చేయడం జరుగుతుంది అని



వారు తెలిపారు ఎఐటియుసి పై తప్పుడు విమర్శలు చేస్తున్న హెచ్ఎంఎస్ దాని రియాజ్ అహ్మద్ విధానాలను ఎండగట్టాలని ఖండించాలని వారు కార్మికులకు పిలుపు ఇచ్చారు

# విజయవంతమైన ప్రభుత్వ విద్యాసంస్థల బంద్...

### - ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు)

భద్రాచలం నవంబర్ 30 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ కు పి పి.డి.ఎస్.యు., యూ.ఎస్.ఎఫ్.ఐ. ఏ.ఐ.ఎస్.బి.లా రాష్ట్ర కార్యవర్గలు పిలుపునివ్వటం జరిగింది. పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు.అధ్వర్యంలో బంద్ విజయవంతం చేయటం జరిగింది. ఈ సందర్భంగా,పి.డి.ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె,గణేష్ మాట్లాడుతూ.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న సందర్భంగా ఆ సంబరాల ఏర్పాట్ల మీద ఉన్న పాలకులు, ప్రభుత్వ అధికారులు విద్యారంగానికి మాత్రం మంత్రిని కేటాయించలేకపోవడం విచారకరం. గత ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విమానాలను నేటి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. పేద విద్యార్థులు ఉన్నత విద్య కోసం కుటుంబాలకు దూరంగా వసతిగృహాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న వారికి పౌష్టికాహారం కావాలని సన్న బియ్యం తో భోజనం అందించాలని డిమాండ్ చేస్తుంటే, గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విషా అహార సంఘటనలు విద్యార్థులను గురుకులాలలో భయభ్రాంతుల మధ్య జీవించేలా చేస్తున్నాయి. గురుకులాలు ఏర్పడిన నాటి నుండి నేటికీ అద్దె భవనాల్లో నిర్వహిస్తూ సరైన తరగతి గదులు, వసతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవి చాలావనట్టు నేడు వరసగా విషాహారాలతో మానసిక ఇబ్బంది కూడా గురవుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పక్కా భవనాలు లేక త్రాగునీరు, మరుగుదొడ్లు లాంటి కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే విద్యార్థినిలు మానసిక ఇబ్బందిని కూడా ఎదుర్కొంటున్నారు. గురుకులాలలో, ప్రభుత్వ పాఠశాలలో సరిపడా సిబ్బంది కూడా లేరు. రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందనేందుకు ఇది ఉదాహరణగా నిలుస్తుంది. తక్షణమే విద్యారంగానికి మంత్రిని కేటాయించాలని, విద్యారంగ సమస్యల పైన దృష్టిని కేంద్రీకరించాలని, సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ




కార్యక్రమంలో నాయకులు. బి,సాగర్, జి.అశోక్ ఆర్.కార్తీక్.తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం ...

### - ఫుడ్ పాయిజన్ కు గురై మరణించిన విద్యార్థినిల మరణం ప్రభుత్వ హత్య
### - తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి
### - వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్.ఎఫ్.ఐ.పి.డి.ఎస్ యు

భద్రాచలం నవంబర్ 30 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం,పి.డి ఎస్.యు.భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ లో భాగంగా భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల సంపూర్ణ బంద్ విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమం ఎస్.ఎఫ్.ఐ పట్టణ నాయకులు రవీందర్ అధ్యక్షతన జరిగింది.అనంతరం వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు శివ ప్రశాంత్, భూపెందర్ మాట్లడుతూ రాష్ట్రంలో రోజురోజుకు విద్యావ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్ట పట్టిస్తుందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా రోజుకో జిల్లాలో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని,ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు.విద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనీ వారు అన్నారు.పాఠశాల సంక్షేమ వసతిగృహాలు,గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయి. రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయి. నాసిరకం భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు రోజురోజుకీ పిట్టల్ల రాలిపోతుంటే ప్రభుత్వం కళ్ళు ఉండి కూడా చూడలేని గుడ్డివాడిలా వ్యవహరిస్తుందని,రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి విద్యాశాఖమంత్రి లేకుండానే ఒక్క సంవత్సరం గడిచిపోతుంది.ఈ సమస్యలు పై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయింది. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగాబందునిర్వహిస్తున్నామని అందులో భాగంగానే భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలన్ని బంద్ నిర్వహించడం జరిగిందని,తక్షణమే ముఖ్యమంత్రి విద్యాశాఖ,వసతిగృహాలు,గురుకులాలు, కెజిబివిలపై రివ్యూ చేసి , సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. పెరిగిన ధరలకు అనుకూలంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని



డిమాండ్ చేశారు,విద్యాశాఖ మంత్రి ని తక్షణమేనియమించాలని డిమాండ్ చేస్తోంది.లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్యపై సమరశీల పోరాటలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.భద్రాచలం లో న్నటువంటిప్రభుత్వపాఠశాలలన్నీస్వచ్ఛందంగా బందును జయప్రదం చేశారు అని వారు అన్నారు. బందు జయప్రదం కుసహకరించినప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు నాయకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యార్థుల వనభోజన కార్యక్రమం

## -బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో వనభోజన కార్యక్రమం.



బోనకల్, నవంబర్ 30. నిజం చెపుతాం: మండలంలోని రాయన్నపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వనభోజన కార్యక్రమం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వనభోజన కార్యక్రమాన్ని ట్రస్ట్ సభ్యులు, దంపతులు తూము రోశయ్య, సుజాతలు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు లు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు నాణ్యమైన చదువును అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు ముందుంటున్నాయని అన్నారు. వనభోజనాలు సంప్రదాయమే కాకుండా అందులో సామాజిక కోణమూ ఉందని అన్నారు. స్నేహాన్ని, సమైక్యతను పెంచేదే ఈ వనభోజన కార్యక్రమం అని అన్నారు. అంతస్తుల తారతమ్యాలు లేని సమైక్యతా భావం ఈ సహపంక్తి భోజనాల్లో వెల్లివిరుస్తుందని తెలిపారు. ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించేలా వన భోజనాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొమ్మినేని కొండలరావు తూము కోటయ్య గీరమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏకలవ్య ఉపాధ్యాయురాలు జి విజయలక్ష్మి, అంగన్వాడీలు ఆశాలు, తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘనంగా సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలు

## - నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

భద్రాచలం నవంబర్ 30 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం పామి లేరులో ఘనంగా సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలు నిర్వహించడంజరిగిందికొత్తగూడెం, భద్రాచలం,మణుగూరు,పాల్వంచ నుండి సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు అత్యధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది ఖమ్మం నుండి నేషనల్ కమిటీ, హైదరాబాదు నుండి నేషనల్ కమిటీ ముఖ్య సభ్యులు హాజరు కావడం జరిగింది.కార్తీక వనభోజనాలు నిజంగా వనంలో జరగడం చాలాసంతోషదాయకంగా ఆనందదాయకంగా ఉన్నదని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారుతెలుగువారి సాంప్రదాయాలకు, ఆచారాలకు, అభిరుచులకు ప్రత్యేకమైనది మన భోజనాల కార్యక్రమం అనితెలియజేశారుకులాలకుఅతీతంగా,మతాలకతీతంగా,ప్రాంతాలకతీతంగా సోదరీమణులు అందరూ ఒకే చోట హాజరై సంతోషాలను ఆనందాలను పంచుకోవడం చాలా సంతృప్తిని ఇచ్చిందని నేషనల్





ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.పామిలేరులో సఖీజాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల విందుగా కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.గోదావరి పరివాహక ప్రాంతమైన పాములేరులో మంచి వాతావరణంలో సఖీ జాతీయ మహిళా మండలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వనభోజనాల కార్యక్రమం జరిగినది.సఖి జాతీయ మహిళా మండలి వనభోజనాల కార్యక్రమానికి హాజరైన సోదరిమణులందరికీ బహుమతులను కానుకగా వనభోజనాల సందర్భంగా ఇవ్వడం జరిగినదిఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ కంచర్ల మంజూష, నేషనల్ కో చైర్ పర్సన్ అనిక గౌరీ, నేషనల్ ట్రెజరర్ రాయలసంధ్య, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు కుంజా రమాదేవి, షేక్ షాహిన్, మహేశ్వర పు మాధవి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జన్నా స్వర్ణలత, నేషనల్ కమిటీ మెంబర్స్ తోటమంగా, జీడిదేవి, నేషనల్ సెక్రటరీ సిహెచ్ నాగమణి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రణబోతు ఉమా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఈశ్వరమ్మ, మణుగూరు ఇంచార్జ్ వేముల స్వరూప, జిల్లా సెక్రటరీ బత్తుల సుజాత, జిల్లా జాయింట్ సెక్రెటరీ గైని లక్ష్మీబాయి, లావణ్య, వసుమతి, రూప, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మంగాదేవి, సీత, సమ్మక్క, కొమరం నిర్మల, శాంత కుమారి, గైని మానస, ఊటుకూరు సింధు, శిరీష, హేమ తదితర మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనకల్ రైతు వేదిక నందు రైతు పండుగ, వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమ



బోనకల్, నవంబర్ 30. నిజం చెపుతా%శీ%:మండల పరిధిలోని బోనకల్ రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన రైతు పండుగ వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహబూబ్ నగర్ లో నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, వరి సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూ బోనస్ ఇవ్వడం ద్వారా రైతులకు ఆర్థిక చేయూతనిస్తుందని, రెండు లక్షలలోపు రుణాలు తీసుకున్నటువంటి, సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన రైతులకు ఈ రైతు పండుగ కార్యక్రమంలో విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు చింతల చెరువు కోటేశ్వరరావు, ఏనుగు నాగేశ్వరరావు ,డీ.సి.సీ.బి డైరెక్టర్ పెరబత్తిని ప్రసాద్ , వ్యవసాయ విస్తారణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్ సాహెబ్, నాగినేని నాగసాయి , దొండపాటి నాగేశ్వరరావు, యంగల ఆనందరావు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమ%శీ% ప్రారంభం



బోనకల్, నవంబర్ 30. నిజం చెపుతాం:ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి యొక్క ఆధ్వర్యంలో "తెలంగాణ సాంస్కృతిక సారధి" చాపల మడుగు కోటేశ్వరరావు బృందం ప్రజా పాలన కళాయాత్ర బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణపల్లి, చొప్పకట్ల పాలెం గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి సంవత్సరం ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అమలు చేస్తున్నటువంటి ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు , ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచిన విధానము, 500 కి గ్యాస్ ను అందిస్తున్న విధానమును గురించి మాట ,పాట ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామాల సెక్రటరీలు ప్రజలు రైతులు పాల్గొన్నారు పాల్గొన్న కళాకారులు చాపలమడుగు కోటేశ్వరరావు బృందం, మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, కొమ్ము రమేష్, మేడ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# బ్రిలియంట్ కిండర్ గార్డెన్ స్కూల్ లో రెడ్ డే సెలబ్రేషన్స్




భద్రాచలం నవంబర్ 30 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సారపాక బ్రిలియంట్ కిండర్ గార్డెన్ స్కూల్ ప్రాంగణంలో రెడ్ డే వేడుకలను విద్యార్థులు టీచర్లు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ రిబ్బన్ కట్ చేసి ఈకార్యక్రమాన్ని,కొనసాగించారు.విద్యార్థినీ విద్యార్థులు రెడ్ డ్రస్సులు ధరించి చూడముచ్చటగా కనిపించారు. ఈ కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ చిన్నపిల్లలు ఎరుపు రంగు కు త్వరగా ఆకర్షితులవుతారు దాని ప్రత్యేకతను గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుంది అని బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్,తెలియజేశారు ఎరుపు రంగు అనేది పిల్లల్లో ఉత్సాహాన్ని శక్తిని సూచించి అందరి దృష్టిని కూడా త్వరగా మరలచే శక్తి ఎరుపు రంగుకు ఉంటుంది అన్నారు.విద్యార్థులు ఎరుపు రంగులో రెడ్ బెలూన్ల ను, పండ్లుజాములను ,టెడ్డీబియర్ ,రెడ్ ఫ్లవర్స్ మొదలైన అనేక ఆట వస్తువులల తో అలరించారు.రైమ్స్, డాన్సులతో ఎంతో ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి రెడ్ డే ని ఘనం గా జరుపుకున్నారు ఈ,కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్.డాక్టర్.బి.ఎన్ ఆర్.హెడ్ మిస్సెస్.స్వర్ణకుమారి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎటపాక వైపు కరకట్ట మంజూరు చేయాలి

## - గ్రామసభలో సిపిఎం డిమాండ్




భద్రాచలం నవంబర్ 30 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సుభాష్ నగర్ వెనుక గోదావరి కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం అందివ్వాలని గ్రామ సభలో సిపిఎం డిమాండ్ చేసింది. భద్రాచలం ఆర్డీవో అధ్యక్షతన జరిగిన గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల అంశం ఎజెండాగా పెట్టిన గ్రామసభలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, మాట్లాడారు.కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు అరా,కొర నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం మానుకోవాలని, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.గోదావరి ముంపు నుండి భద్రాచలం రక్షణకు కరకట్ట పొడిగించాలని సిపిఎం అనేక పోరాటాలు చేసిందని ఫలితంగా వచ్చిన ఈ కరకట్టను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని అన్నారు. ప్రస్తుతం నిర్మించే ఈ కరకట్ట 700 మీటర్లు పొడవు మాత్రమే ఉందని దీనికి కేవలం 38 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. దీనితోపాటు రామాలయం నుండి సుభాష్ నగర్ కాలనీ వరకు, బుజ్జి సెంటర్ నుండి ఎటపాక చివరి వరకు కరకట్టను అభివృద్ధి చేయాలని దాని ఎత్తు పెంచి, పొడిగించాలని దానికి కావలసిన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ గ్రామసభలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామితో పాటు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, భూపేంద్ర శాఖ కార్యదర్శి రాధా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పటిస్తున్న: మిర్జాపూర్ గ్రామస్తులు



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 30 (నిజం చెపుతాం న్యూస్)నసురుల్లాబాద్ మండల్ మిర్జాపూర్ గ్రామంలో ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పటిస్తున్న గ్రామస్తులు శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ పీఠాధిపతులు గారి దివ్య ఆశీస్సులతో హనుమాన్ దాసుడు వై నాగభూషణం గురుస్వామి రాష్ట్ర ప్రచార సీనియర్ కార్యదర్శి సాయ గౌడ్ గురు స్వామి అంబిల్పూర్ రాజు గురుస్వామి ఆలయ పూజారి శంకరప్ప గార్ల ఆశీస్సులతో మిర్జాపూర్ శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ మందిరం లో ప్రతి శనివారం ఉదయం ఏడున్నర గంటలకి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణము జరుపుకుంటున్నాం ఈ కార్యక్రమంలో పోతులూరి అశోక్ గురుస్వామి జంగిల్ అనిల్ కుమ్మరి గంగాధర్ కరోబార్ భూమయ్య జంగిల్ జెడి పురం కార్తీక్ హౌస్ ల రామలక్ష్మణులు వేదాంత్ తదితర హనుమాన్ భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు హనుమాన్ సేవా సమితి మిర్జాపూర్ గ్రామ గురు స్వాములు పాల్గొన్నారు

# రైతుల పండగ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎ.ఎం.సి చైర్మన్ గుండేటి గోపిక



వెల్గటూర్ నవంబర్ 30(నిజం చెపుతాం ) వెల్గటూర్ రైతు వేదికలో నిర్వహించిన రైతుల పండుగ మరియు వీడియో కాన్ఫరెన్స్ లో ఏ.ఎం.సి.చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ సాయికిరణ్, ఏఈవో లు లావణ్య, ఫిర్దోజ్, స్రవంతి, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ గోలి రత్నకర్,ఏ.ఎం.సి. వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్, మాజీ ఎంపిటిసి అనుమాలా మంజుల, మాజీ ఉప సర్పంచులు సందీప్ రెడ్డి వెల్గటూర్ ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం నిధులతో మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తాం : నెమలి అనిల్ కుమార్

## - తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ , నవంబర్ 30(నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో మల్లాపూర్ డివిజన్ లోని పలు రోడ్డు పనులకోసం సీఎం నిధులతో 60 లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా శనివారం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజులలో సీఎం నిధులతో మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి మల్లాపూర్ లో అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు బెల్లం శ్రీనివాస్, పీ.జీ .సుదర్శన్,జమీలా బేగం,మక్తాల బాలరాజ్ గౌడ్,దంతూరి రాజు గౌడ్, ఎం.శ్రీనివాస్ రెడ్డి,మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పరా సాయి గౌడ్, మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర బాలరాజ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జానీ భాయ్, జోష్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్,సెక్రటరీ రూపేందర్, ఎస్. వి .కిట్టు,కరుణాకర్ గౌడ్ ,చారీ,సురేష్,వర్మ,మైనారిటీ అధ్యక్షులు ఫాసిద్దీన్,సోనీ గౌడ్, నజ్మా, మహిళా అధ్యక్షురాలు శైలజ, జనరల్ సెక్రటరీ ఇంతియాజ్ బేగం,వర్కింగ్ ప్రెసిడెంట్ లావణ్య, జాయింట్ సెక్రటరీ ఇజరోతబోను, ఎస్ సి. సెల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి,అక్కు,హరి,వినేష్,గోవింద్,రఘు,సురేష్,ఇమ్రాన్ తదితరులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మరియు బస్తి వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ-షాదీ ముభారక్ చెక్'లను అందజేసిన ఎమ్మెల్యే తెల్లం,కలెక్టర్ దివాకర్




భద్రాచలం నవంబర్ 30 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వాజేడు మండలం,తెలంగాణ ప్రజాప్రభుత్వం అడబిడ్డలకు సహాయర్ధంగా అందజేస్తున్న కళ్యాణలక్ష్మీ-షాదీ ముభారక్" పథకాలకు సంబంధించి అర్హులైన సుమారు18 మందికి.జిల్లా కలెక్టర్,అధికారులు మరియు నాయకుల సమన్వయంతో సంబధిత లబ్ధిదారులకు సహాయక చెక్కులను అందజేసిన నియోజకవర్గ,శాసనసభ్యులు.ప్రజానాయకులు,తెల్లం వెంకటరావు,ఈ కార్యక్రమంలోజిల్లా,కలెక్టర్ దివాకర్ వాజేడు మండల అధికారులు, తాసిల్దార్,వీరభద్ర,ప్రసాద్,ఎంపీడీవో విజయ,డిసిఒ సుద్దార్ సింగ్, ఎం.పీ.ఓ శ్రీకాంత్, డిపిఓ తాసిల్దారు రాహుల్ చంద్ర వర్మ,మండలం సిఐ బండారు కుమార్,ఎస్సై రుద్రారం హరీష్,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులుమరియు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం, మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 30 (నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్,మంగాపురం కాలనీ సంబంధించిన బి వంశీ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ నాయకుడు ఉదయ్ కిరణ్ , తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ?1,60,000/- రూపాయలు, పి హారిక ?2,50,000/-,ఉమదేవి ?1,50,000/-ఉప్పల్ లక్ష్మ రెడ్డి కాలనీ ,మంజూరు చేయించి శనివారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారుఈ కార్యక్రమం లో తౌఫిక్ రఫీక్ ,తుమ్మల దేవి రెడ్డి, అలీమ్ ,అన్వర్ ,హనుమంత్ అఫ్జల్ ,తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానమే ప్రాణ ధానం




## - రెండు చుక్కల రక్తం ఒక నిండు ప్రాణం నిలబెడుతుంది.

## - రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్‌లి

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కారెడ్డి నవంబర్ 30( నిజం చెపుతం,)నారాయణ ఖేడ్ పట్టణం లోని శ్రీ రామమందిరంలో దీక్షలో ఉన్న అయ్యప్ప సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో శనివారం నాడు నిర్వహించిన ఉచిత రక్త దానశిభిరం విజవంతం అయ్యింది ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక వేత్త సేవా కార్యకర్త తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్త దాత అవార్డు గ్రహీత ఓం ప్రకాష్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతీ ఒక్కరూ ఎన్నో రుగ్మతలతో బాధపడుతూ ఆసుపత్రులకు వెళుతున్నారు.రక్త హీనతతో బాధ పడుతూ రక్తం కోసం లక్షలు ఖర్చు చేస్తున్నారు. మానవీయాకోణంతో ఆలోచించి తన వంతుగా ఎన్నోవిడతలుగా రక్తదానం చేసాను.మీరు ఇచ్చే రక్తం ఒక నిండుప్రాణం కాపడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రామ్ మందిర్ అయ్యప్ప సేవ సమితి గురుస్వాములు స్వాములు శివానంద్ గురుస్వామి, మోహన్ గౌడ్ గురు స్వామి, మల్లప్ప గురుస్వామి, పాండు గురు స్వామి, ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీమహాలక్ష్మి హాస్పిటల్ మరియు స్వర్ణ జ్యువెలర్స్ నాగిరెడ్డి తదితరులుపాల్గొనడం జరిగిందిలి